# భూసేకరణ,పునరావస కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



16లో...


నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 20, డిసెంబర్ 2023 16 పేజీలు




# కాల్వపల్లికి కదిలిన యంత్రాంగం

- గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు
- పొటాషియం, కాల్షియం పడిపోతున్నట్లు గుర్తింపు
- గడప గడపకు వెళ్లిన వైద్య బృందం
- 27 మంది గ్రామస్తుల రక్త నమునాలు సేకరణ
- అదుపులోనే ఉంది ఆందోళన అవసరంలేదు
- వైరల్ ఫీవర్‌గా అనుమానం వైద్యులు



**గరిడేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి యంత్రాంగం కదిలింది..మంగళవారం వార్తలో కాల్వపల్లిలో వింత వ్యాధి అనే శీర్షికన వచ్చిన కథనానికి సంబంధిత అధికార యంత్రాంగం స్పందించింది. మంగళవారం వైద్యబృందంతో పాటు ఇతర శాఖల అధికారులు గ్రామంలో పర్యటించారు. ఇంటిఇంటికి తిరిగి వివరాలు సేకరించారు. జ్వరంతో, నొప్పులతో ఇబ్బంది పడుతున్న సుమారు 27మంది బాధితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. బాధితుల ఇతర ఆసుపత్రులలో చూపించుకున్న మెడికల్ రిపోర్ట్స్‌ను పరిశీలించారు.


2వ పేజీలో...

## పార్లమెంట్ ఎన్నికలకు

# సన్నద్ధం

- మెజార్టీ సీట్ల గెలుపుపై దృష్టి
- 28 నుండి ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ
- ఎన్నికల ఇంచార్జిల నియామకం

వివరాలు 2 లో..



ప్రభాతవార్త,సూర్యాపేట : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. స్థానిక సంస్థల కంటే ముందుగా లోక్‌సభ ఎన్నికలే జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రస్తుతం కాంగ్రెస్ అంతగా దృష్టిసారించడం లేదు. ఆరు గ్యారెంటీల అమలు, లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుంది. ఈ నేపధ్యంలోనే హైద్రాబాద్‌లో జరిగిన పిఎసి సమావేశంలో కాంగ్రెస్ అగ్రనాయకత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. నాలుగైదు మాసాలు ముందుగానే లోక్‌సభ ఎన్నికల ఇంచార్జిలను ఖరారు చేసింది. నల్లగొండ లోక్‌సభ ఎన్నికల ఇంచార్జిగా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి లోక్‌సభ ఎన్నికల ఇంచార్జిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని

# బీఆర్ఎస్ హయాంలో ధరణి మోసాలు అంత ఇంత కాదండోయ్...





2 లో..

- తవ్వే కొద్దీ వెలుగులోకి వస్తున్న వాస్తవాలు..
- వార్త కథనాలు తప్పు అంటు కొన్ని పత్రికల కితాబు..
- 247 భూదాన్ భూములు కాకుంటే సిసిఎల్ఏ స్థాయిలో పైరవిలు ఎందుకు..?
- కోట్లరూపాయలు చేతులు మారడమెందుకు..?
- రెవెన్యూ సిబ్బందితో కలిసి రికార్డులే మాయం చేసేదేందుకు..?
- భూధాన్ భూమీ కాదని నిర్ధారణ చేయని ఎమ్మార్వో..
- అయినా కొన్ని పత్రికల్లో తప్పుడు కథనాలెందుకు..?

# పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల ఇంచార్జిలను నియమించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో కూడా ఎన్నికల వేడి ఊపందుకుంటుంది. ప్రస్తుతం ఎంపిలుగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో ఎంపి పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తిరిగి రెండు స్థానాలను గెలిపించుకునేందుకు ఇరువురు మంత్రులు ఇప్పటి నుండే వ్యూహాత్మకంగా వ్యవహరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో గెలుపొందే లక్ష్యంగా పార్టీ అధిష్ఠానం ముందుకు సాగుతుండడంతో ఇరువురు మంత్రులు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించి సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నారు. కేంద్రంలో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే రాష్ట్రంలో సైతం మెజార్టీ స్థానాలు గెలిపించుకునే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలపై ఎంతగానో ఉంది. ఈ క్రమంలోనే బూత్ స్థాయి నుండి తగిన జాగ్రత్తలు తీసుకునేలా కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు చేపట్టింది. ఎన్నికల సంఘం కొత్త ఓటర్ల నమోదుకు మరో అవకాశం ఇవ్వడంతో ఓటర్ల నమదుపై కాంగ్రెస్ దృష్టిసారించింది. జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కుకై ధరఖాస్తులు చేసుకోవాలనడంతో బూత్ స్థాయి నుండి ఓటర్ల నమోదుకు చర్యలు చేపట్టారు. ఓటు హక్కుకు అర్హులైన వారిని గుర్తించి ధరఖాస్తులు చేయించే పనిలో నిమగ్నమయ్యారు. బూత్ స్థాయిలో కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఈ నెల 28 నుండి ధరఖాస్తులను స్వీకరించనున్నారు. 1885, డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరు గ్యారెంటీలకు ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500 నగదు, ఫించన్లు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకై లబ్ధిదారుల ఎంపిక చేయనున్నారు. గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నెల 28 నుండి ధరఖాస్తులను స్వీకరించి గ్రామసభలు ఏర్పాటు చేసి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుండడంతో సమర్థవంతంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ఏళ్ల తరబడి ఎంతో మంది కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకై ఎదురు చూస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్‌లు అందని అర్హులకు కనీసం ఇందిరమ్మ ఇళ్ళ అయినా వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను గెల్చుకునే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లోపే నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల స్థానంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పక్కాగా అమలు చేసి అర్హులైన వారందరికీ న్యాయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, అధికారులతో నిత్యం సమీక్షలు చేస్తూ పథకాల అమలే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. రెండవ విడత మంత్రివర్గంలో మరి కొంత మంది ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చేందుకు పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. అంతే కాకుండా ఎమ్మెల్యేలకు నామినేటెడ్ పదవులను కట్టబెట్టి లోక్‌సభ ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేసేలా చర్యలు తీసుకుంటుంది. ఏది ఏమైనప్పటికీ లోక్‌సభ ఎన్నికల వేడి ఊపందుకుంటుంది.

# కాల్వపల్లికి కదిలిన యంత్రాంగం



మొదటి పేజీ తరువాయి

గ్రామంలో ఉన్న వారితో పాటు ఇతర ప్రాంతాలకు చికిత్సకోసం వెళ్లిన వారి వివరాలు కూడా సేకరించారు. గ్రామంలో ఉన్న వా టర్ టా ంక్ నుంచి సరఫరా జరిగే నీటితో పాటు గ్రామానికి ప్యూర్‌ఫైడ్ వాటర్ సరఫరా చేస్తున్న వారి వివరాలు సేకరించి అక్కడి నుంచి కూడా నీటిని సేకరించి పరీక్షకు పంపాలని పంచాయతీ కార్యదర్శిని వైద్యాధికారులు ఆదేశించారు. ఇప్పటివరకు బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల పరీక్షల అనంతరం వైరల్ ఫీవర్‌గా వై ద్యాధికారులు అనుమానిస్తున్నారు. ఖమ్మం,కోదాడు, హుజూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో బాధితులు చేయించుకున్న రక్త పరీక్షల రిపోర్ట్సును, వైద్య బృందం సేకరించిన రక్త నమూనాల పరీక్షలలో అధికంగా పొటాషియం, కాల్షియం తగ్గినట్లుగా గుర్తించినట్లు వైద్యాధికారులు తెలిపారు.మొదట జ్వరం వచ్చి రెండు రోజులలో తగ్గిన తర్వాత కీళ్ల నొ ప్పులు, వాపులు, ముఖం,మెడ భాగంలో దురద వస్తుందని బాధితులు తెలిపారు. కాని రక్త పరీక్షల్లో ఎవరికి కూడా డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ లాంటివి ఉన్నట్లు గుర్తించలేదని వైద్యబృందం పేర్కొన్నారు. గ్రామంలో జ్వరం వచ్చిన వారు వెంటనే వైద్య బృందానికి విషయాన్ని తెలియపర్చాలని, మాస్కులు ధరించాలని, ఇతర అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో పరిస్థితిని బట్టి ప్రస్తుతం మెడికల్ క్యాంప్ కొనసాగించనున్నట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరాజు,మండల వైద్యాధికారి నరేష్, పిహెచ్ఎన్ ప్రమీల,సూపర్‌వైజర్ సోములమ్మ, వైద్య సిబ్బంది ఉపేందర్,శ్రీనివాస్, ఏఎన్ఎంలు కవిత,అరుణతో పాటు పంచాయతీ కార్యదర్శి బిక్షం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో ధరణి మోసాలు అంత ఇంత కాదండోయ్



**చింతపల్లి ప్రభాతవార్త:** గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ఇదే అదునుగా భావించిన కొంత మంది రియల్టర్లకు ప్రభుత్వ భూములపై కన్నుపడింది. ధన, రాజకీయ పలుకుబడులతో కుంటలు, చెరువులు, భూదాన్ భూములు అనే తేడా లేకుండా రెవెన్యూ సిబ్బందితో చేతులు కలిపి రికార్డులే మాయం చేసి రైతులను మభ్యపెట్టో లేదంటే భయపెట్టో తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి పట్టాలుగా మార్చుకొని కోట్లకు పడగలెత్తుతూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టారు. చింతపల్లి మండలంలో బీఆర్ఎస్ హయాంలో ఇటువంటివి తవ్వే కొద్దీ వెలుగులోకి వస్తున్నాయి.ప్రభుత్వ అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకొని, రాజకీయ పలుకుబడులతో వారి అక్రమాలకు సజావుగా నిర్వహించుకున్నారు. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలోని 247 సర్వే నెంబర్‌లోని 6.29 భూమి నాగార్జున సాగర్ - హైదరాబాద్ హైవే పక్కన ఉండడంతో ఆ భూమి కోట్ల రూపాయలు విలువచేస్తుందని ఇదే అదునుగా భావించి ఒక రియల్టర్ రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని లక్షలలో భూములను దక్కించుకొని కోట్లలో లాభర్జనకు సిద్ధమాయ్యడు. 2.22 గుంటల భూధాన్ భూమిని పట్టాలుగా మార్చుకొని వెంచర్లు చేశారని, ప్రభాతవార్త కథనాలు అవస్తవాలు అని కొన్ని పత్రికలో ఆ రియల్టర్ ప్రచురించడం హాస్యాస్పదం. భూధాన్ భూములు కానప్పుడు మండల బీఆర్ఎస్ నాయకులతో చేతులు కలిపి నియోజకవర్గ స్థాయి మాజీ ప్రజాప్రతినిధిచే రాష్ట్ర స్థాయిలో ఫైరవీలు చేసి రెవెన్యూ సిబ్బందిని తన అధీనంలో పెట్టుకొని రెవెన్యూ రికార్డులే మాయం చేసి కోట్ల రూపాయలు చేతులు మార్చి సిసిఎల్ఏకు అప్లై చేసి ఎన్ఓసి తీసుకువొచ్చి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఆర్డీఓ ఆఫీసుకు అక్కడినుండి కలెక్టర్‌కు పంపి పిఓబిని అవోక్ చేయమని పంపిన ఫైల్ చింతపల్లి ధరణి ఆపరేటర్ ద్వారా కలెక్టర్ ఆఫీస్‌లో ఉండే కోఆర్డినేటర్ ద్వారా పిఓబి లాక్ ఓపెన్ చేయించి, ఆ భూమిని భూదాన్ నుండి పట్టా భూమిగా రిజిస్ట్రేషన్ చేసుకొని గ్రామ స్థాయిలో నాల పర్మిషన్లు పొందడానికి గ్రామ ప్రజలకు ఇవ్వవలసిన సమాచారాన్ని గుట్టుగా సాగించి, పర్మిషన్లు పొంది డిటిసిపిలే అవుట్కు దరఖాస్తులు చేసుకోగా గ్రామపంచాయతీ స్థాయిలో గ్రామ ప్రజలు ఎవరు ఇట్టి భూమిపై అభ్యంతరాలు తెలపలేదని అధికారులను నమ్మించి డిటిసిపి లేఓటు పర్మిషన్లు తెచ్చుకున్నారు. ఇట్టి విషయాలు ఆ వాస్తవాలైతే కథనాలు ప్రచురించిన వార్త రిపోర్టర్‌పై బెదిరింపు, ఎందుకు చేశారు. ఇట్టి భూమిని రియల్టర్‌కు అమ్మకం చేసిన ఒక రైతు నీ భూములు భూదానం భూములతే మా పైనలు మాకు తిరిగి చెల్లించవలస్తుందని బెదిరించి, ఆ రైతుతో మా భూములు పట్టా భూములే అని ప్రెస్ నోట్ రిలీస్ చేయించి, కొందరు పత్రిక విలేకరులను తమ గుప్పిట్లో పెట్టుకొని ముడుపులు చెల్లించి ఆ రియల్టర్ అవస్తవాలను వాస్తవాలని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నించాడు. చింతపల్లి మండల తహసీల్దార్ ఇట్టి భూములు భూదాన్ భూములు కాదంటూ పట్టా భూములేనని రికార్డ్ చెపుతున్నాయని, తానే స్వయంగా రిపోర్టర్‌లకు చెప్పినట్టు ప్రచురించిన విషయంపై ఎమ్మార్వోను వివరణ కోరగా నాకు ఎవరు వరవాణి ద్వారా కానీ, ఆఫీస్‌కు వచ్చిగాని నన్ను ఏ విలేకరు వివరణ అడగలేదని, నేను ఏమి చెప్పలేదని తెలిపారు.

-భూముల దస్త్రాలను పరిశీలించి నివేదిక ఇస్తాం

-ఎమ్మార్వో శంషుద్దీన్



మండలంలోని బ.ూదాన్, దొ వాలయ్ దస్త్రాలను పూర్తి స్థాయిలో పరిశీలన చేసి, పాత దస్త్రాలన్ని పరిశీలించి, కుర్మేడ్ గ్రామంలో సర్వే నెం 247లో బ.ూదాన్ భూములలో అక్రమ దందాలు ఏర్పాటు చేసారని వార్త కథనాలకు స్పందిస్తూ నిజానిజాలను నిర్ధారించి మా జిల్లా ఉన్నత అధికారులకు తెలియజేస్తాము. అప్పటివరకు నన్ను వివరణ కోరకుండా వారి ఇష్టానుసారంగా వారికి తోచినట్టుగా వార్తలలో ప్రచురించడం తగదన్నారు.

# ఉపాధ్యాయుని మృతికి సంతాపం

నకిరేకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

నకిరేకల్ పట్టణం పటేల్ నగర్ లో ఉపాధ్యాయుడు బిబినేపల్లి శ్రీనివాస రావు మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు దైద రవీందర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొరిశెట్టి జగన్నాథం మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట పలువురు కా ంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.



# శ్రీనివాస్‌రావు మృతికి ఎమ్మెల్యే వీరేశం సంతాపం

నకిరేకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వార్డుకి చెందిన బిబినేపల్లి శ్రీనివాస్‌రావు (ఉపాధ్యాయుడు) అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఓదార్చారు.నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకి చెందిన మొరిశెట్టి జగన్నాధం గారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొండ యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నకిరేకల్ పట్టణానికి చెందిన ఎండి రహీం గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగ వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం.

# ఆలయ అభివృద్ధికి సహకరించాలి





## భక్తులకు వసతుల కల్పనకు నిధులను ఏర్పాటు చేయాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

భక్తుల కొంగుబంగారంగా తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న ప్రముఖ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి అశేషంగా తరలి వస్తున్న భక్తుల వసతుల కల్పనకు మరియు ఆలయ అభివృద్ధికి నిధులు సమకూర్చి తోడ్పడాలని కోమటి రెడ్డి సోదరులను ఆలయ అధికారులు మరియు గ్రామస్థులు కోరారు.ఇటవలి ఎన్నికలలో గెలుపొంది నల్లగొండ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యేగా మంగళవారం హైద్రాబాదులోని వారి నివాసంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ నవీన్ కుమార్ మరియు ఆలయ సిబ్బంది వారిని మర్యాద పూర్వకంగా కలుసుకుని వారికి స్వామి వారి చిత్రపటాలను, శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ ప్రధానార్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం వేదాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మరియు గ్రామస్థులు చెర్వుగట్టు ఆలయ మరియు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, నేతగాని కృష్ణ, కిట్టు, వారాల రమేశ్, గడుసు శశిధర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, గ్రాస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని సన్నిధిలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

మండలంలోని మాండ్ర కక్కిరేణి శివారులోని స్వర్ణగిరిలో కొలువుదీరిన శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ స్వామి సమేతంగా కొలువుదీరిన స్వామి వారి సన్నిధిలో మంగళవారం ఆంజనేయ మాలాధరుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు,శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి పంచామృతాభిషేకములు, ప్రత్యేక పూజలను అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆలయ చైర్మన్ ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మలు ప్రతినిత్యం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులకు తమ మొక్కులు చెల్లించుకునేందుకు మంచి అవకాశం కల్పిస్తున్నారని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ స్వర్ణగిరి శ్రీ పట్టాభిరామాలయంలో, అదే విధంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలను ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, భక్తులు ఈ పూజలలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయన కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండ సౌమ్య రమేశ్, గురుస్వాములు గురుజ



రాములు స్వామి, గుండు నరసింహా స్వామి ,గురుజ రామచంద్రులు, అండాలు, క్రాంతి, మధు, తేరటిపల్లి సుమ ఉపేందర్, యాట వెంకన్న, రాణెమ్మ, అలుదాసు నారాయణ రాజు, మాండ్ర నార్కట్‌పల్లి గ్రామాల భక్తులు పాల్గొన్నారు. అనంతరం దాతలు గురుజ రాములు రాజేశ్వరిల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం పట్టణానికి చెందిన రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు వారి కుమార్తె సాయి పుట్టిన రోజు సందర్భంగా స్నేహితుడు శివప్రసాద్ గురుస్వామి లలిత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసంలో ప్రతి రోజు ప్రతి రోజు అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర వ్వహిస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సుమారు 500 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. దంతాల నాగయ్య దమయంతి దంపతులు 20 డబ్బాల మంచి నూనె, కల్లూరి పద్మజ సత్యనారాయణ దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసేందుకు సహకరించారు. ఈ కార్య క్రమంలో రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, బేతవోలు గురుస్వామి, సురభి నర్స య్య, లక్ష్మీనారాయణ, సుబ్బిశెట్టి, శ్రీను, రామనాథం, సత్యం, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్య తీసుకోవాలి

*వేములపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

మండలంలోని శెట్టిపాలెం గ్రామ పంచాయతీ, ముండ్లపహాడ్ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని వేములపల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌శర్మకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లా వెంకటయ్య ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ శెట్టిపాలెం గ్రామపంచాయతీ ముండ్లపహాడ్ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 103/20లో 11గుంటలు, సర్వేనెంబర్ 103/31లో 4గుంటల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి అక్రమంగా కట్టడం చేసి గెస్ట్ హౌస్‌గా మార్చి రహదారిని మూసి వేశారని ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంత పుల్లయ్య, బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పగడాల ముత్తు మరువలేని సేవలు

**...ఆపదలో ఉన్నవారిని ఆదుకునే వ్యక్తి**

*మర్రిగూడ,19డిసెంబర్,ప్రభాతవార్త:*



పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు పేదల,అభాగ్యులపాలిట ఆపన్న హస్తంగా ఆదుకుంటూ జన నీరాజనాలు అందుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మర్రిగూడ మండలం తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన కె.యోనా ఈ మద్యకాలంలో యాక్సిడెంట్‌కు గరి అయ్యి మృతి చెందాడు.ఇంటి యజమాని మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో , విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ ముత్తు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు ముత్తుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిధులెన్ని మంజూరు అయినా మండల కేంద్రంలో ఇరుకు రోడ్లతో ప్రజల నానా తంటాలు

*మర్రిగూడ,19డిసెంబర్,ప్రభాతవార్త:*

గత బిఆర్‌ఎస్‌ప్రభుత్వంలో లక్షలకొద్ది నిధులు మంజూరు అయినప్పటికీ మరిగ్రూడ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు గల ఇరుకు రోడ్డును మరమ్మత్తులు చేయడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మునుగోడు మాజి ఎమ్మెల్యే పూర్తిగా విఫలం ఆయ్యారు. మర్రిగూడ మండలంలోని 20 గ్రామ పంచాయతీల ప్రజలు తమ అవసరాలకోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన రహదారి మండల కేంద్రంగుండా ఉన్నప్పటికీ నాంపల్లి, గుర్రంపోడ్ వైపు వెళ్లాల్సిన వాహనాలు అదేవిదంగా మర్రిగూడ మాల్ వెళ్లాల్సిన పెద్ద తరహా, చిన్న తరహా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ, మద్యలో పాదచారులు గతంలో సైడ్‌గా ఉన్నటువంటి డ్రైనేజిలో ప్రమాదవశాత్తు పడినటువంటి సంఘటలను ఎన్నో ఉన్నాయి, తక్షణం మరమ్మత్తులు చేపట్టి వాహన చోదకులు, పాద చారులను ఆదుకునే అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ కార్యాలయాలకు వెళుతున్న లబ్దిదారులు సంబందిత అధికారలను కోరుతున్నారు.

## ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

జిల్లాలోని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఎసిపి కోర్సులో ఖాళీగా ఉన్న ఒక పోస్టు, నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ ఒక పోస్టుకు ఈ నెల 23వ తేదీలోగా జిల్లా కేంద్రంలోని డిఐఈవో కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మెరిట్ ప్రాతిపదికన జరగనున్నట్లు తెలిపారు.


**BEFORE THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: MALKAJGIRI**

**O.S. No. 1696 OF 2022**

Between:
Late Patla Gangamma (Died) & 4 ors ....Plaintiffs
And
Late Patla Chokka Rao alias P. Sukkaiah (Died) & Ors ....Defendants

To,
3. Mrs. P. Suguna W/o Late Patla Chokka Rao alias P. Sukkaiah Aged about Major, Occ.: Housewife R/o H.No.: 3-59/34/8, Plot No.: 8/Part & 9/Part, in Survey No.: 673/1 and 674, Shantinagar, Uppal - 500039
4. Mrs. Lenkala Sujatha, W/o. Lenkala Venu D/o. Patla Chokka Rao alias P. Sukkaiah, Aged Major, Occ.: Housewife, R/o. Kondagadapa Village, Mothkur Mandal, Nalgonda District -508277
5. Mrs. Veeraboina Kavitha, W/o. Veeraboina Mallesh, D/o Patla Chokka Rao alias P. Sukkaiah, Aged Major, Occ.: Housewife, R/o. Medipally, Medchal-Malkajgiri District-500 098

**NOTICE TO LEGAL HEIRS**

Take notice that the above case O.S. No. 1696 of 2022 is pending on the file of the Hon'ble II ADDL. SENIOR CIVIL JUDGE at Malkajgiri filed by the Plaintiffs for Partition. Take further notice that you being the Defendant Nos 3 to 5 in O.S. No. 1696 of 2022, in capacity as the Legal Heirs of Late Mr. Patla Chokka Rao alias P. Sukkaiah are informed that the case O.S. No. 1696 of 2022 stands posted to 29/12/2023 for your appearance either in person or through counsel on the above said date before Hon'ble II ADDL.SENIOR CIVIL JUDGE at Malkajgiri otherwise the case will be decided as per law. Hence this notice.

**//BY ORDER OF THE COURT//**

**Thomas George**
**PC Nirmala**
**Manav Gecil Thomas,**
O/o. THOMAS GEORGE & ASSOCIATES
(Solicitors & Advocates),
H.No. 2-3-74/174, Satyanagar Colony,
Uppal, Hyderabad - 500 039
**Tel: 09849253977, 9618574425**
Email Id: manavgecilthomas@gmail.com
Website: www.tgalaw.in

# పోటు శ్రీనివాసరావు మృతి పార్టీకి తీరని లోటు

మునగాల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కమ్యూనిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగి మిలిటెంట్ కార్యకర్తగా ప్రజల మన్ననలను పొందిన గొప్ప వ్యక్తి క్రామేడ్ పోటు శ్రీనివాసరావు అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం కొక్కిరేణి గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందిన పోటు శ్రీనివాసరావు భౌతికకాయానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి అనంతరం అంతిమయాత్రలో పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో ప్రజా సమస్యలపై పనిచేయడంతో పాటు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఆయన పాత్ర గొప్పదన్నారు. పోటు శ్రీనివాసరావు మృతి సీపీఎం పార్టీకి తీరనిలోటని, వారి ఆశయసాధన కోసం మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, ముల్కలపల్లి రాములు, దేవరం వెంకటరెడ్డి, మిట్టగడుపుల ముత్యాలు,



వేల్పుల వెంకన్న, చందా చంద్రయ్య, ఎస్కె సైదా, పోటు లక్ష్మయ్య, పోటు దుర్గారావు, పోటు వెంకటరామయ్య, నందిగామ సైదులు, నిడిగొండ శంభయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, అంబటి భిక్షం, యానాల సోమయ్య, ముల్కలపల్లి సైదులు, రేఖ, లింగయ్య, మామిడి గురుమూర్తి, ముల్కలపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభను చాటిన గురుకుల విద్యార్థినిలు

నడిగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

9వ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చాటుకున్నారు. పెద్దపల్లి జిల్లా నంది మేడారంలో జరిగిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో టెన్ని కాయిట్ లో ప్రథమ బహుమతిని సాధించారు. 10వ తరగతి చదువుతున్న ఎం. కావేరి, ఎం. కీర్తన టెన్నికాయిట్‌లో



ప్రథమ బహుమతి సాధించి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో శిక్షణ పొందుతున్నారు. అదే విధంగా గురుకులాలలో నిర్వహించే ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ మీట్ ఖో – ఖో పోటీలకు ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం. అక్షర, కె. రాజేశ్వరి ఎంపికయ్యారు. కబడ్డి పోటీలకు 10వ తరగతి చదువుతున్న కె. కృప, ఎస్. స్మైలీ కూడా ఇంటర్ సొసైటీ క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపికైన బాలికలను, రాష్ట్ర స్థాయిలో టెన్నికాయిట్‌లో ప్రథమ బహుమతి సాధించిన బాలికలను మంగళవారం ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రిన్సిపాల్ కోరారు. వ్యాయామ ఉపాధ్యాయులైన సుధారాణి, కరిష్మలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## కొరివి కృష్ణస్వామి 56వ వర్ధంతి

కోదాడ రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు, హైద్రాబాద్ నగర తొలి మేయర్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కొరివి కృష్ణస్వామి 56వ వర్ధంతిని మంగళవారం కోదాడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ నాయకత్వంలోనే ముదిరాజ్ జాతికి చాలా మేలు జరిగిందన్నారు. మొదటగా కుల సంఘాన్ని ఏర్పాటు చేసి కుల అభివృద్ధికి పాటుపడుతూ సమాజంలో ముదిరాజ్‌లు ప్రధాన పాత్ర పోషించాలని కృష్ణస్వామి పేర్కొన్నారని తెలిపారు. అదే విధంగా ఈనాటి హైద్రాబాద్ నగర అభివృద్ధికి తొలి పునాధి వేసిన గొప్ప మహనీయుడు కొరివి కృష్ణస్వామి అని, త్వరలో కోదాడ పట్టణంలో కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్



సర్పంచ్‌లు చింతకాయల ఉపేందర్, మామిడి నాగమణి చినరాములు, మాజీ ఎంపిపి టి. రామయ్య, సారగండ్ల సత్తయ్య, తమ్మనబోయిన వీరబాబు, అల్లి వీరబాబు, మూసి మట్టయ్య, చిలక రమేష్, గుండ్లపల్లి వెంకన్న, యెన్న బోయిన పూర్ణచందర్‌రావు, తోకల మల్సూరు, పిట్టల నర్సింహారావు, చాగంటి కోటేశ్వరరావు, చంద్రవంక నారాయణ, రవి, లింగం, రాంబాబు, దుస్సా విప్లవరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వేడుకలు

నడిగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని బృందావనపురం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయికృష్ణమాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ధనుర్మాస వేడుకల ప్రాధాన్యతను వివరించారు. మంగళహారతులతో గోదాదేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. మండలంలోని నడిగూడెం, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో కూడా ధనుర్మాస వేడుకలు ఘనంగా జరిగాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.



## ఉచిత పశు వైద్య శిబిరం

అనంతగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో మంగళవారం రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 45 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు, సర్పంచ్ నెల్లూరి లీలావతి, పశు వైద్యాధికారులు నాగేంద్రబాబు, సుప్రియ, రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ సీనియర్ ఆఫీసర్ రాకేష్, అభిజిత్ గాంధీ, పశు వైద్య సిబ్బంది పివిరావు, జయమ్మ, ఖాన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




## బిఎల్‌వోలకు శిక్షణ

నడిగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఓటర్ జాబితాలపై బిఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై అవగాహన కల్పించారు. 2024, జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కుకై ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం అవకాశం కలి ్పంచిందన్నారు. వచ్చే జనవరి 5 వరకు బిఎల్‌వోలు ఇంటింటికి తిరిగి అర్హుల నుండి ధరఖాస్తులు స్వీకరించాలన్నారు. జనవరి 6న ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. 22 వరకు అభ్యంతరాలు స్వీకరించి ఫిబ్రవరి 8న తుది జాబితాను ప్రకటించనున్నారు. ఎఎల్‌ఎంటి వి. రామారావు బిఎల్‌వోలకు శిక్షణ ఇచ్చి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమామాలిని, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా రూపకల్పనలో బిఎల్‌వోలదే కీలకపాత్ర

అనంతగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఓటర్ జాబితా సవరణను బూత్ లెవల్ అధికారులు పకడ్బందీగా పూర్తి చేయాలని కోదాడ ఆర్డీవో ఆర్. సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని బూత్ లెవల్ అధికారులకు రెండవ దశ ఓటర్ జాబితా సవరణపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఓటర్ జాబితాలో చేర్పులు, తొలగింపులు, పేరు చిరునామా సవరణలు, డబుల్ ఎంట్రీల తొలగింపు, నూతన పోలింగ్ స్టేషన్‌లో ఒకే కుటుంబంలో సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు, జనవరి 1, 2024 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటర్ జాబితాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్ హమీద్ బిఎల్‌వోలకు జాబితా రూపకల్పనలో చేపట్టాల్సిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో విజయశ్రీ, ఎంపీఈవో నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ జానకిరాంరెడ్డి, ఆర్ఐ జానిపాషా, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రుపకల్పనకు సహకరించాలి

*మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త*

ప్రత్యేక ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అఖిలపక్ష పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ డిసెంబర్ 20వ తేదీ నుండి ఈ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలియజేస్తూ 2024 జనవరి 6నుండి 22వ తేదీ వరకు అభ్యంతరాలు అందజేయ వచ్చన్నారు. జనవరి ఆరవ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించ నున్నామని ఫిబ్రవరి 8న తుది ఓటర్ల



నమోదు జాబితాను ప్రకటిస్తామన్నారు. బిఎల్ ఓలకు, సూపర్‌వైజర్‌లకు ఓటర్ల జాబితా నమోదుపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మృతుల ఓటర్ల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేస్తామని వాటి తొలగింపుపై స్థానికంగా విచారణ చేపడుతామని పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌శాతంపై పట్టణ ప్రాంతాలలో 60శాతం నమోదు కాకపోవడం తమ దృష్టికి వచ్చిందని గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్‌శాతం 90శాతానికి చేరుకుందన్నారు. పట్టణ ప్రాంత ఓటర్లను చైతన్య వంతులు చేయాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు సురేష్ నాయుడు, వెంకన్న, కన్నా, రాము, శివ రాజు, విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పర్వదినానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

క్రిస్మస్ పర్వదినానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులు, క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులతో క్రిస్మస్ పండుగ నిర్వహణపై జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధ్యక్షతన సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయిని మాట్లాడుతూ క్రిస్మస్‌తో పాటు అన్ని పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. పండుగలను నిర్వాహణలో అందరి సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. సమన్వయంతో పండుగ నిర్వహించి ప్రత్యేకంగా పేరును తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి వెయ్యి దుస్తుల పంపిణీతో పాటు, ఫెస్ట్ నిర్వాహణకు రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. క్రిస్మస్ పండుగ నిర్వాహణలో అన్ని విభాగాల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పండుగ నిర్వాహణలో ఏ సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని




ఆదేశించారు. వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ భారీ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చెపడుతామన్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్లకు క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు, క్రైస్తవులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా కేక్‌ను కట్ చేయించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇవి. శ్రీనివాసరావు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు ఎల్.రమేష్, శ్రీనివాస్, ఏసీపీ కిరణ్‌కుమార్, ఫాస్టర్లు ఐజాక్, మంద కుమార్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విశ్వవిద్యాలయానికి చట్ట బద్ధతవిభజన హామీలో గిరిజన యూనివర్సిటీ మంజూరు

### బిల్లును ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ధన్యవాదాలు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మత్రి డా.దనసరి అనసూయ

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

హైదరాబాద్‌లో శీతాకాల విడిదికి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. సీతక్క మంగళవారం కలిసి సమ్మక్క సారలమ్మ కేంద్ర



విశ్వవిద్యాలయానికి చట్ట బద్ధత కల్పిస్తూ బిల్లును ఆమోదించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ నెలలో రామప్పకు రాష్ట్రపతి వచ్చిన సందర్భంగా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని తాను కోరడం జరిగిందని అన్నారు. 2014 లో రాష్ట్ర విభజన హామీ ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఆనాటి కాంగ్రేస్ పార్టీ హామీ ఇవ్వడం జరిగిందని, దీనితో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని తెలిపారు. అన్ని రకాలుగా వెనుకబడిన ములుగు జిల్లా అభివృద్ధి చెందుతుందని, గిరిజన యూనివర్సిటీకి 889 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

# సిఎంఆర్‌లో బియ్యం సరఫరాలో ములుగు జిల్లా క్లీన్ చీట్

### 96 శాతం బియ్యం ప్రభుత్వానికి అందజేత
### డిసెంబర్ 31 లోగా మిగతా 4 శాతం పూర్తి
### తెలంగాణ రాష్ట్రంలో 3వ స్థానంలో ములుగు
### అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో సిఎంఆర్ రైస్ వ్యవహారంలో వెలుగు చూసిన భారీ కుంభ కోణంలో ములుగు జిల్లా క్లీన్ చీట్ గా ఉంది. సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో రాష్ట్రంలో ములుగు జిల్లా మూడవ స్థానంలో ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అయితే జిల్లాలో మాత్రం గతంలో ఒక రెండు రైస్ మిల్లులు మంగపేట మండలంలోని శ్రీదుర్గ రైస్ మిల్లు, ములుగు జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్ మిల్లులు 2019-20 సీజన్ సిఎంఆర్ బియ్యం విషయంలో అవకతవకలకు పాల్పడటంతో పెండిగ్‌లో ఉన్నాయి.సాయి సహస్ర రైస్ మిల్లు ఒరిజినల్‌గా 2,834 టన్నులు బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ఫైన్‌తో కలిపి 3,549 టన్నులు బియ్యం సివిల్ సప్లైకి బాకీ పడ్డారు. అలాగే మంగపేట మండలం బోరు నరాస్రపూర్ కు చెందిన శ్రీ దుర్గ రైస్ మిల్లు ఒరిజినల్‌గా 1386 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, ఫైన్‌తో కలిపి 1907 టన్నుల బియ్యం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉత్తమ్ కుమార్ రెడ్డి సివిల్ సప్లై మంత్రిగా పదవీ బాధ్యతలు




చేపట్టిన వెంటనే సివిల్ సప్లై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సిఎంఆర్ ధాన్యం, ఇవ్వాల్సిన బియ్యంపై ఆరా తీశారు. సివిల్ సప్లై శాఖ రూ. 56 వేల కోట్ల అప్పులు ఉండగా, అందులో రూ. 11 వేల కోట్లు నష్టాల్లో ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. గతంలో ప్రధానంగా రాష్ట్రంలో కొంత మంది మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం మిల్లింగ్ చేయడంలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడినందునే మిల్లుల్లో ఉన్న ధాన్యం నిల్వలను కాజేసినట్లు పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై ధాన్యం అమ్ముకున్న మిల్లర్ల పై ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు సన్నద్ధం అయినందున, మిల్లర్లు అట్టి ధాన్యంకు సంబంధించిన డబ్బులను ప్రభుత్వానికి చెల్లిస్తామని పేర్కొంటున్నారు.

## ఎమ్మెల్యేను కలసిన డియంహెచ్‌వో

*మహబూబాబాద్,డిసెంబర్19,ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌ను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సబ్ యూనిట్ అఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపివో రుక్మొద్దిన్‌లు ఉన్నారు.

## కొత్త రేషన్ కార్డులు,పింఛన్ల కోసం 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### -గ్రామాల్లోనే ఎంపిక

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



తెలంగాణలో ఏళ్లుగా గంపెడాశలతో ఎదురుచూస్తున్న పేదల కల తీరబోతోంది.రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొత్తగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. డిసెంబర్ 28 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు,చేర్పులూ,తప్పులు సరి చేయడం తదితర అంశాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించ నున్నారు.ఈ నెల 28 నుంచి రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తామని,కొత్త రేషన్ కార్డులు,పింఛన్లు,హౌసింగ్‌పై గ్రామ సభలో నిర్ణయం మేరకు లబ్దిదారులను ఎంపిక చేస్తామని పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే బియ్యం పక్కదారి పట్టకుండా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చారు.

## జెరూసలేం బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త-సుబేదారి:*



కాజీపేటలోని 51వ డివిజన్ శాంతినగర్‌లోని జెరూసలేం బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ఐజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెలేతో పాటు పాస్టర్ ఐజాక్, కార్పొరేటర్ శ్రీమాన్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

*దేవరుప్పుల, డిసెంబరు 19 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం నల్లకుంటతండా, కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని, ఝాన్సీ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట తండా కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మంగ్య, బానోతు వెంకన్న, భాస్కర్, బాబు, శ్రీకాంత్, గ్రామపార్టీ యూత్ ఉపాధ్యక్షుడు బానోతురవి, యూత్‌నాయకులు అరుణ్, సుమన్, నరేష్‌నాయక్, కామారెడ్డిగూడెం సీనియర్ నాయకుడు వాడపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లేపల్లి మైసమ్మ వద్ద మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 19:



నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా అనుముల గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం కల్లేపల్లి మైసమ్మ వద్ద తమ మొక్కును తీర్చుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రా రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు పిల్లి అంజనేయులు, మజ్జిగపు అశోక్‌రెడ్డి, డీలర్ సైదులు ఆధ్వర్యంలో కల్లేపల్లి మైసమ్మ వద్ద పొట్టేలును ఏటగా సమర్పించి మొక్కును తీర్చుకున్నారు. కార్యక్రమంలో జూపల్లి శ్రీనివాస్, కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, అనంతరెడ్డి, చరంబడ రాజు, మేకల నాగిరెడ్డి, గోర్ల ఈదయ్య, తూటిపల్లి శివ, బాలకృష్ణ, జూపల్లి కోటేష్, కమమనంపాటి కోటేష్, పిల్లి నరేష్, సింగారపు నగేష్, పోలే మధుసూదన్, రాంబాబు, జూపల్లి యాదయ్య, అంజిరెడ్డి, బక్కతట్ల శ్రీను, పవన్, నాగరాజు, యాదగిరి, సైదులు, యాదయ్య, రజిని, సాయి, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, డిసెంబర్, 19 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంకు చెందిన పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ ముదుగుల మల్లేశం ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి కాసుల ఆంజనేయులుగౌడ్ సమకూర్చిన రూ.5 వేల నగదును మంగళవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి ఆ కుటుంబానికి బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కాసుల సాయిగౌడ్, పొట్ట వెంకటేశం, పంజాల వేణుగౌడ్, గోసుకొండ మహేష్ తదితరులున్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షునిగా బోయ రాములు

చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త





యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షునిగా బోయ రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భువనగిరిలో మంగళవారం జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోయ రాములును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస ఉతన్న దుబ్బాక యాదయ్యను జిల్లా కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం కోసం మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి యాసం విజయ్‌కుమార్‌లకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## సిసిరోడ్ వేశారు.. గుంటలను మరిచారు.

మర్రిగూడ,19డిసెంబర్,ప్రభాతవార్త:

మర్రిగూడ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌నుండి కొండూరు మూల మలుపు వరకు సిసి రోడ్డు వేసిన ఆర్‌అండ్‌బి అధికారులు కాంట్రాక్టర్లు సిసి రోడు వేసి ప్రయాణికులకు మాత్రం గుంటలను మిగిల్చి ప్రమాదాలకు గురి చేస్తున్నారు.ఆర్‌అండ్ బి అధికారులను ఫోన్ ద్వారాగాని ప్రత్యక్షంగాగాని ప్రయత్నించినప్పటికీ అందుబాటులో లేకపోవడం గమనార్హం. కాంట్రాక్టర్ జానీ, గత పాలకుల హయాంలో 45 లక్షలకు పైగా ఆర్‌అండ్‌బి నిధులను వెచ్చించి నాసిరకం రోడ్లు వేశారంటూ వాహన చోదకులు ,ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ పాలకులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై రాజీవ్ గాంధీ విగ్రహంవద్ద రోడ్డుపై గుంటలను మిగిల్చి ఆర్‌అండ్‌బి అధికారులు కాంటాక్టర్లతో కమీషన్లు తీసుకునిపూర్తి మరమ్మత్తులు చేపట్టకుండా అర్థాంతరంగా వదిలివేశారంటూ మర్రిగూడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం ఆర్‌అండ్‌బి అధికారులు చోద్యం చూడకుండా కాంట్రాక్టర్లను నిద్రావస్థలోంచి మేలుకొనేలా తక్షణ చర్యలు పూర్తి స్థాయిలో చేపట్టాలని కోరుతున్నారు.

## అండర్-14 రగ్బీ జాతీయ క్రీడలకు ఎన్నికైన జైకేసారం విద్యార్థినీ ప్రణిత

చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన కొంక ప్రణతి అండర్-14 విభాగంగలో రగ్బీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. మేడ్చల్ జిల్లా కెఎల్‌ఆర్ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 11, 12 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 రగ్బీ బాలికల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున జైకేసారం గ్రామానికి చెందిన కొంక ప్రణతి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపర్చారు. ప్రణతి పాఠశాలలో 8వ తరగతి చదువుతూ జాతీయ క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయురాలు అంబటి రేణుకలు తెలిపారు. కాగా రగ్బీ క్రీడల్లో ప్రతిభ కనపర్చి జాతీయ క్రీడలకు ఎంపికైన పణతిని మంగళవారం పాఠశాలలో సర్పంచు సైదులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

## జాతీయ రైఫిల్ షూటింగ్‌కు ఎంపికైన డాన్‌బోస్కో విద్యార్థులు

చండూరు,19డిసెంబర్,ప్రభాతవార్త:



జాతీయ రైఫిల్ షూటింగ్‌కు స్థానిక డాన్‌బోస్కో జూనియర్ కళాశాల విద్యార్థులు స్పందన పూజితలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపాల్ బాలశౌరి అభినందించారు. అదేవిధంగా అకాడమిద్వారా శిక్షణ ఇచ్చిన ట్రైనర్ నానిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో తమ ప్రతిభ కనబరచం అభినందనీయం అని, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

గరిడేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బొలిశెట్టి లక్ష్మి నర్సయ్య(55) తన పొలం వద్ద మంగళ వారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. తన పొలం వద్ద వరాలకు మందు కొట్టేందుకు వెళ్లిన లక్ష్మినర్స య్య మోటర్ పనిచేయడం లేదని దానికి ఉన్న కేబుల్ వైర్‌ను పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. చనిపోయిన లక్ష్మీనర్సయ్యకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. పొలంలో పనికోసం వెళ్లి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. లక్ష్మినర్సయ్య చనిపోవటంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## సమస్యల వలలో గట్టుప్పల నూతన మండలం

...ఫార్మాకంపెనీ రద్దు చేయాలి

...కర్నాటి మల్లేశం

చండూరు/గట్టుప్పల,19డిసెంబర్,ప్రభాతవార్త:



ఫార్మాకంపెనీ రద్దు చేయాలని సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.సమస్యలతో ధర్నాలు, ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో గత ప్రభుత్వం నూతన మండలం ఏర్పాటు చేసిందని ,ఏర్పాటు అయిన నాటినుండి తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవం నుండి కార్యాలయం సాఫీగా సాగుతున్నప్పటికీ సిబ్బంది కొరత, భూ సమస్యలు ఉన్నాయని,ఇంకా మెరుగు పరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో సైతం సిబ్బంది కొరత, మండల వ్యాప్తంగా లింకురోడ్డు, నామాపురం రోడ్డు తదితర సమస్యలు మండల వ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. గ్రామ పరిధిలో ఫార్మా కంపెనీని స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి తక్షణం రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మండలంలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని కర్నాటి మల్లేశం కోరారు.

## అనురాగ్‌లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహణ

అనంతగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన హైకీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల కొరకు మంగళవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పూజిత, వినయ్‌కుమార్, ఫర్వేజ్ ఇర్ఫాన్, క్లస్టర్ మేనేజర్లు ఈ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ తమ కంపెనీ ఐటి, ట్రెనింగ్ బిజినెస్ డెవలపర్సుగా రాణిస్తున్నామన్నారు. ఈ డ్రైవ్‌లో సుమారు 270 మంది బిటెక్, ఎంబిఎ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 120 మంది హెచ్‌ఆర్ రౌండ్‌కు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. చివరగా 26 మంది ఎంపిక చేశామని తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ. 8 లక్షలు, తమ కోర్సు పూర్తి అయిన తరువాత వీరు విధుల్లో చేరాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ నియామక పత్రం అందుకున్న క్రమశిక్షణతో పనిచేసి ఉజ్వల భవిష్యత్‌ను అనుభవించాలన్నారు. సెలెక్టు కాని వారు సెలెక్టు అయిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మున్ముందు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీపీవో విద్యాసాగర్ పర్యవేక్షించారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సన్మానం

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*



రాష్ట్ర రోడ్డు, భవనాల మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. వైద్యులు ఎదు ర్కొంటున్న సమస్యలను మంత్రి కోమటిరెడ్డి దృష్టికి డాక్టర్లు తీసుకెళ్ళారు. మంత్రి కోమటిరెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడంలో తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ అనిత రాణి, స్టేట్ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు, సెక్రటరీ డా.రమేష్, ట్రెజరర్ ఎం.ప్రవీణ్,వైస్ ప్రసిడెంట్ డా.రాజేశ్వరి ఉన్నారు.

## ప్రతి పల్లెటూరుకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలి

*మునగాల, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని కొక్కిరేణి గ్రామంలో సీపీఎం గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం ప్రతి గ్రామంలో విద్యార్థులు, మహిళలు, ప్రజలకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ప్రతి పల్లెటూరుకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని తక్షణమే అమలు చేసి పల్లెటూర్లలో మహిళలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్‌విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్నసైదులు, ముల్కలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త*




మండలంలోని వల్లాపురం, తెల్లబెల్లి గ్రామాల్లో మంగళవారం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. సిరి పురం బ్రాంచి మేనేజర్ యాదగిరి, బిజెపి మండల అధ్యక్షుడు దున్నా సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులంతా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవబత్తిని వెంకట నర్సయ్య, వట్టికూటి చంద్రయ్య, బిజెపి నాయకులు లతీఫ్, బండారు శోభా రాణి, రీనా, గురవయ్య, పాపయ్య, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావుకు ఆత్మీయ వీడ్కోలు






*చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయుడు, మండల నోడల్ అధికారి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చెన్నూరు నర్సింగరావుకు గ్రామస్తులు ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచి అరుదైన గౌరవం దక్కింది. మంగళ వారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు కొండకింది అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈమేరకు నర్సింగరావును తోటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పూలదండలు వేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు ఎనిమిదేళ్ళ క్రితం వచ్చి అకుంఠిత దీక్షతో పాఠశాల అభివృద్ధికి దాతలసహకారంతో ఎంతో కృషి చేశారని తెలిపారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడికివెళ్ళినా వృత్తికి వన్నెతీసుకొచ్చే విధంగానే పనిచేయాలని ఆయన సేవలు కొనియాడారు. తనకు ఇంతమంచి వీడ్కోలు పలికిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహా,సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహా, ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, విద్యాకమిటిచైర్మన్ బత్తుల నర్సింహాగౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, ప్రధానో పాధ్యాయులు సైదానాయక్, నర్సిరెడ్డి, దంతూరి సైదులు గౌడ్, వెంకట్ రెడ్డి, పంతంగి కరుణాకర్ గౌడ్, రెబెల్లి శరత్, కౌలస్య, శోబారాణి, శ్యామ్ సుందర్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సోమగాని సైదులు, మోహన్‌రెడ్డి, చంద్రయ్య, లింగయ్య, ధనలక్ష్మి, సులోచన, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు బోయ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అండాలు, వెంకట్ రావు, రాంరెడ్డి, సంధ్యారాణి, వెంకట్‌రెడ్డి, సుదాకర్‌రెడ్డి, జయంతి మాల, గరిషె అంజయ్య, కిరణ్, ఆంజనేయులు,దయాకర్, శ్రీనివాస్, శ్రావణి, ఎంఆర్‌సి సిబ్బంది జయకాంత్, వరలక్ష్మి, సరిత, ప్రవళిక, నాయకులు నర్సింగ్ వెంకటేష్,బొడిగె సైదులు, అంజయ్య, ప్రభాకర్,శివ,పిల్లి మహేష్,వాజీద్ తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న రక్తదాన శిబిరానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు, కోమటిరెడ్డి సోదరుల అభిమానులు అధకి సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు ఒక ప్రకటనలో కోరారు.

## అభిమాననాయకునికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*




గత ఎన్నో ఏళ్ళుగా కోమటిరెడ్డి సోదరులకు అనుచరులుగా, పార్టీ అబి మానులుగా ఉన్న నేతలు, నాయకులు వారి విజయం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ నేతగాని కృష్ణ మంగళవారం హైద్రాబాదు లోని కోమటిరెడ్డి నివాసంలో ఇరువురిని మర్యిద పూర్వకంగా కలుసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామాత్యులుగా నియమితులవడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట పార్టీ నాయకులు గడుసు శశిధర్ రెడ్డి,మరియు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు కట్టంగూర్‌లో ప్రతీక్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం

**కట్టంగూర్,డిసెంబర్19,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పాతగ్రామ పంచాయతీ వద్ద బుధవారం ఉదయం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి తెలిపారు. ఈ కార్య క్రమానికి మండలకేంద్రానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు హాజరుకావాలని కోరారు.

## శ్రీశైల మల్లికార్జునుని ఆశీస్సులతో నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



శ్రీశైల మల్లికార్జున స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా కృషి చేసేందుకు అన్ని విధాలుగా శక్తి సామర్థ్యాలను ఆయరారోగ్యాలను ఆ స్వామి వారి ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం స్వామి వారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం కు అందించి వారి విజయం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.ప్రసాదాలను అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్తయ్య గౌడ్, పుల్లెంల అచ్చాలు గౌడ్, మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, మేడబోయిన రాంబాబు యాదవ్, బైరోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఎంఎస్‌పి నాయకులు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*



నకిరేకల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వేముల వీరేశంను ఎంఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ, జిల్లా నాయకులు ఎరసానిగోపాల్ మాదిగ, పెరిక లింగస్వామి మాదిగ, నోముల పురుషోత్తం మాదితగ, బుస్సు శంకర్ మాదిగ మంగళవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# స్థానిక సంస్థలకే సంపూర్ణ అధికారాలు : మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు




**చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త :** కెతెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించి అధికారంలోకి రావడం పట్ల మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం హైద్రాబాద్‌లోని మున్సిపల్ ఛాంబర్స్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలకే సంపూర్ణ అధికారాలు ఇవ్వాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు మంచి రోజులు వచ్చాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 మున్సిపల్ చట్టం దా ్వరా స్థానిక సంస్థల అధికారాలను ఏకీకృతం చేసి ప్రజా ప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ గాంధీ ఆశయం మేరకు తిరిగి పాత చట్టాన్ని అమలు చేసే విధంగా చట్ట సవరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. 2019 చట్టం అసంపూర్తిగా అసంబద్ధంగా ప్రజా ప్రతినిధుల అధికారాలను కాలరాసే విధంగా ఉందన్నారు. ఈ చట్టాన్ని సమూలంగా మార్చివేయాలని ఆయన కోరారు. కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన విస్తృత అధికారాలను రద్దు చేయాలని, అధికారులకు అధికారాలు, ప్రజా ప్రతినిధులకు బాధ్యతలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఆరరకు వీధి దీపాలను సైతం వదలకుండా ఓ ప్రైవేటే సంస్థకు అప్పగించి మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించిందన్నారు. ఈ మేరకు పలు అంశాలపై ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మాణం చేసి ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఛాంబర్స్ సెక్రటరీ ఎడమ సత్యం, వైస్ చైర్మన్ మంజుల రమేష్, నరసింహా,ఈశ్వర్, రాజమౌలి, నరేందర్, సుధా మహేందర్, విజయలక్ష్మి, రాంపాల్ నాయక్ తదితరులూన్నరు.

# పారదర్శకంగా ఉపాధిహామీ పనులు చేపట్టాలి

- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

-డిఆర్‌డివో పిడి సుందరి కిరణ్



**మఠంపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులను పారదర్శకంగా నిర్వహించాలని విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డిఆర్‌డి వో సూర్యాపేట జిల్లా పిడి సుందరి కిరణ్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 29 గ్రామపంచాయితీ ఆవాస గ్రామాల్లో ది.1 జనవరి 2022 నుండి ది.31మార్చి 2023వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులు 1179 పనులకు రూ.6కోట్ల 66లక్షల 26వేల 773లు పనులపై 14వ విడత సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని,మండలంలో 2022-23 సంవత్సరకాలంలో రూ.6,66,26,773 ఉపాధిహామీ పథకంలో పనులు చేపట్టడం జరిగిందని, అందులో కూలీలకు రూ.4,35,60,381లు చెల్లింపులు జరిగాయని,మెటిరీయల్ ద్వారా రు.30,66,392లు, ఫారెస్ట్ పనుల్లో కూలీలకు రూ.1,62,286లు చెల్లించడం జరిగిందని,మెటీరియల్ ద్వారా రూ.1,98,712లు చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఇట్టి పనుల పై సోషల్ ఆడిట్ బృందంవారు ఈనెల 8వ నుండి 16వతేది వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని,ఉపాధిహామీ పనులను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలన్నారు.పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేసి మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాలన్నారు.అనంతరం సోషల్ ఆడిట్ బృందంవారు ఆయా గ్రామపంచాయితీ నివాస గ్రామాల్లో నిర్వహించిన సర్వే నివేదికను ప్రజావేదికలో చదివి వినిపించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి ముడావత్ పార్వతి అధ్యక్షతన ఎంపిడివో మామిడి జానకిరాములు, హెచ్ఆర్.ప్రవీణ్‌కుమార్, అంబుడ్స్ మెన్ లచ్చీరాంనాయక్,ఎస్ఆర్‌పి రమేష్,ఏపివో ఉమ,ఎంపివో ఆంజనేయులు, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలను సహించేది లేదు

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు, ప్రభాతవార్త :** అడ్డగూడూరు మండలం పరిధిలోని బిక్కేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేసే సహించేది లేదని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు తను ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ధర్మారం, కోటమర్తి గ్రామాల మధ్యన ఇసుక రవాణా కొరకు వాగులో వేసిన మట్టి రోడ్లను మంగళవారం ఆయన జేసీబీతో గ్రామస్తుల సమక్షంలో తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ఎన్నో ఏళ్ళుగా రైతులు బిక్కేరు వాగులో వేసిన బోర్లతోనే జీవనాధారంగా రైతులు వ్యవసాయం చేస్తూ బ్రతుకుతున్నారని, ఒకనాడు ఊట, మోటతోనే పంటలు పండించి జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. అదే క్రమంలో ఇసుక రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయం కుంటు పడుతుందని అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల నాడి తెలిసిన వ్యక్తి అని వాగు నుండి ఒక ఇసుక రేణువు కూడా పోనీయనని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వాగుల వేసిన రోడ్డను తొలగిస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని, అదే మాట ప్రకారం వాగులో వేసిన మట్టి రోడ్లను తొలగిస్తున్నామని అన్నారు. గత పాలకులు అక్రమ ఇసుక రవాణా చేసి మన బతుకుపై బండరాయి మోకారని అన్నారు. వాగులో రోడ్డు కోసం పోసిన మట్టిని రైతులు వ్యవసాయ బావుల వద్ద మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్యయాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, సర్పంచ్‌లు చిప్పలపల్లి బాబు, నిమ్మనగోటి జోజి, ఎంపిటీసీ పాయం యాదమ్మ, సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్, పూలపల్లి సోమిరెడ్డి, ఏరో మచ్చస్‌రెడ్డి, సోమయ్యగౌడ్, గైడెపు పాండు, నాగరాజు, బాలెంల సైదులు, బైరెడ్డి సందీప్, మందుల జానీ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీలు



**పెన్‌పహాడ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి రామ్ పతి మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్, పొట్లపహాడ్, అన్నారంబ్రిడ్జి గ్రామపంచాయితీలలోని అంగన్వాడి, ప్రైమరీ హెల్త్ సెంటర్, నర్సరీ, గ్రామపంచాయితీ కార్యాలయాలను సందర్శించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది పొట్ల పహాడ్ గ్రామంలో చేపట్టిన కార్యక్రమాన్ని పరిశీలించారు. అదే ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించి మధ్యాహ్న బోజనం మెను నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. పెన్‌పహాడ్‌లోని మీ సేవ కేంద్రంలో ప్రజలకు అందిస్తున్నా సేవలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది సక్రమమైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ ఏకస్వామి, ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు శివకుమార్, విద్యదర్, సతీస్, పంచాయితీ సిబ్బంది శ్రవణ్, క్షేత్ర సహాయకులు జ్యోతి, శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రోగ్రాం ఆఫీసర్



**నూతనకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పిహెచ్‌సీలో ల్యాబ్ టెస్టుల నిర్వహణ, వైద్య చికిత్స నిర్వహణ, వివిధ అంశాలపై సిబ్బంది నుండి రివ్యూ తీసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి చూశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి ఆశ్రిత, పిహెచ్ఎన్ తార, సూపర్‌వైజర్ చిన్ని, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# రాచకొండ పోలీసు కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రవెల్లి కృష్ణ



**మోత్కూర్ ప్రభాతవార్త:**

మంగళవారం నూతనంగా రాచకొండ పోలీస్ కమీషనర్ పదవి బాధ్యతలు చేపట్టిన టి.సుధీర్‌బాబు ఐపీఎస్‌ని రాచకొండ కమీషనరేట్ ఆఫీసులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు ఎర్రవెల్లి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.

## మున్సిపల్ చైర్మన్ పరామర్శ

చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి మాదిగ తండ్రి రుద్రవరం పాపయ్య ఇటీవల మృతి చెందారు. మంగళవారం లింగస్వామిని శివనేనిగూడెంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటిరెడ్డి, డిసిసి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్యలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల పరమేష్, ఎడ్ల మాలింగం, గోగుల మహేందర్‌రెడ్డి,గంగాపురం లింగస్వామి, మైలు బిక్షం, ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు బుష్ శంకర్, పాలకృష్ణ, పెరిక లింగస్వామి, రుద్రవరం రవీందర్, రుద్రవరం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగం, బివెల్లంల ప్రాజెక్టు, ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ చిట్యాల మండల కౌన్సిల్ సమావేశం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎస్కె షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా నల్లగొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో టిఆర్ఎస్ నిర్లక్ష్య వైఖరి మూలంగా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్ణీత కాలంలో పూర్తి చేసి ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఇండ్లు రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగ సైదులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, ఎస్.కె.షరీఫ్,బోలుగూరి లింగయ్య, మేకలబిక్షం, రావుల చిన్న వెంకన్న, దామనూరి అంజయ్య తదితరులు ఉన్నారు.

## గురుకులాలలో ఐదవ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం

నాగార్జునసాగర్, డిసెంబర్ 19,ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్ర గురుకుల విద్యాలయాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నాగార్జునసాగర్ మహాత్మాజ్యోతిభాపూలే ప్రిన్సిపల్ రజనీకాంత్ తెలిపారు. మంగళవారం ప్రిన్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఎస్‌సి.ఎస్‌టి, బిసి జనరల్ గురుకులాలలో 2024 2025 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ప్రవేశానికి ఈనెల 18వ తేది నుండి జనవరి 6వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు నాలుగవ తరగతి చదువుతున్న వారై ఉండాలి. మరిన్ని వివరాలకు హెల్ప్ లైన్ నెం. 180042545678 సంప్రదించగలరు. స్థానిక ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సంప్రదించి సమాచారం తెలుసుకోవచ్చును.

## 25న అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్ సర్వీస్

కోదాడ రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

తమిళనాడులోని అరుణాచలేశ్వరుని గిరి ప్రదర్శన చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం ఈ నెల 25న స్థానిక కోదాడ ఆర్టీసి డిపో నుండి ప్రత్యేక బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. దీనిలో భాగంగా 25వ తేదీన కోదాడ నుండి బయలుదేరి కాణిపాకం, అరుణాచలం వెళ్లి తిరుగు ప్రయాణంలో వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని 27న ఉదయం కోదాడకు చేరుకుంటుందన్నారు. దీనికి గాను బుకింగ్ ప్రారంభం అయినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు సీటు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. చార్జీ ఒక్కొక్కరికి రూ. 3500 ఉంటుందన్నారు. ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ 7989225791, 7382833498, 9573953143 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# చలి ప్రభావం నుండి వరి నారుమడి రక్షణ





కేతేపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

కొర్లపాడు గ్రామంలో వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం సందర్శించడం జరిగింది. యాసంగిలో చలి ప్రభావం నుండి నారుమడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు మరియు ఎరుపు రంగులోకి మరియు కొన్నిసార్లు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టవలసిన రక్షణ చర్యలు సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి పెడుతూ ఉండాలి. రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలతో నారుమడి మీద కప్పి మరుసటిరోజు ఉదయం తీసివేయాలి. జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయి. కావున జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి 2 గ్రాముల కార్బెండాజిమ్ మరియు మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారి చేయాలి. కాండం తొలుచు పురుగు బారినుండి కాపాడుకోవడానికి కార్బోఫ్యురాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒకకిలో చొప్పున చల్లాలి చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉన్నప్పో అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయాలి. కేతేపల్లి మండలకేంద్రంలో ఉన్న ఎరువుల షాపులు సాధారణ తనిఖీ చేయటం జరిగింది. అందులో భాగంగా ఎరువుల నిల్వలు అమ్మకాలు పరిశీలించి ఎరువుల అమ్మకాలు ఈపోస్ మెషిన్ ద్వారా మాత్రమే చేయాలని ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు నర్సయ్య, మూల్యూర్, మహేష్ మరియు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 'బెల్టు బంద్'పై ఎక్సైజ్ అధికారుల స్పెషల్ డ్రైవ్

మర్రిగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదనంతరం బెల్టు షాపులను బంద్ చేయిస్తామన్న ఇచ్చిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ అధికారులు గత రెండు, మూడు రోజులుగా బెల్టుషాపుల బంద్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో బెల్టుషాపులను మూసివేయాలని హెచ్చరించినట్లు విశ్వసనీయమ సమాచారం. నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి, గుర్రంపోడు మండలాల్లోని వైన్‌షాపుల నుండి బెల్టుషాపులకు మద్యం సరఫరా చేయకూడదని హెచ్చరించినట్లు సమగ్ర సమాచారం. వైన్‌షాపులు ఉదయం నుండి రాత్రి వరకు ప్రభుత్వ నిర్దేశించిన సమయాల్లో మాత్రమే తెరచి ఉంచాలని నిర్వాహకులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నెల 24లోపు బెల్టుషాపులు నిర్వహించకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల బెల్టుషాపుల నిర్వాహకులను హెచ్చరించినట్లు సమాచారం. 25 నుండి మాత్రం నుండి ఎలాంటి ఫిర్యాధులు అందినా, తమ దృష్టికి వచ్చినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. ఏది ఏమైనా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించకుండా ఉండేందుకు ఎక్సైజ్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి, బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారుల ద్వారా తెలిసిన విశ్వసనీయ సమాచారం.

## అవినీతి అంతమే ధ్యేయంగా పనిచేయాలి

**ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దిడ్డి సుధాకర్**

**ఆప్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యార శ్రీను నియామకం**

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



ప్రజలందరికి సంక్షేమ ఫలాలు చేరవేయడంతో పాటు అవినీతి అంతమే ధ్యేయంగా ఆప్ శ్రేణులు పనిచేయాలని ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర ఇంచార్జి దిడ్డిసుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆప్ రాష్ట్ర ఇంచార్జి దిడ్డి సుధాకర్ ఎక్స్‌కన్వీనర్,కోర్ కమిటి సభ్యులు బుర్రరాముగౌడ్, డాక్టర్ అన్సారీలు కలిసిసమావేశంలో ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన యార శ్రీనును నియమించారు. వారు యార శ్రీనుకు నియామకపత్రం అందజేసి అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా యార్ల శ్రీను మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంపల్ల పురుషోత్తంరెడ్డి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేయడంతో పాటురానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామన్నారు. ఆప్ చీఫ్ కేజ్రీవాల్ నాయకత్వంలో అవినీతి అంతమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటికి శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈపిఎస్95 పెన్షనర్లను ఆదుకోవాలి

**అధ్యక్షులు నార్ల రాందాసు**

నాగార్జునసాగర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

డిసెంబర్ 19 కేంద్ర ప్రభుత్వం ఈపిఎస్ 95 రిటైర్ ఉద్యోగుల పెన్షనర్లకు 7500 మరియు డిఏలు మెడికల్‌ను తక్షణమే ప్రారంభించాలని జాతీయ సంఘర్షణ సమితి తెలంగాణ స్టేట్ అధ్యక్షుడు నార్ల రామదాసు అన్నారు. హిల్ కాలనీ విజయ్ విహార్ నందు మంగళవారం అధ్యక్షుడు రాందాస్ ఆధ్వర్యంలో ఈపిఎస్ 95 పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 35 సంవత్సరాలు ప్రైవేట్ సంస్థల్లో పనిచేసిన రిటైర్ అయిన కార్మికులకు రావలసినటువంటి పెన్షన్ను కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 7500 పించను మరియు డిఏలు మెడికల్ ఇవ్వాలిన అన్నారు. దేశంలో 70లక్షల మంది ఈపిఎస్95 పెన్షనర్లు ఉన్నారన్నారు. ప్రధాన మంత్రి మోదీ కేంద్ర కార్మికశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ త్వరలో పెన్షనర్లకు రావలసినటువంటి పెన్షన్ ఇవ్వాలని అన్నారు.లేకుంటే దేశ వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కె. శ్రీనివాసరమణ బాలకృష్ణ, మహేష్, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలి: మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇండోర్‌స్టేడియంలో డిఎస్ఎ అధ్వర్యంలో నిర్వహిస్తున్న 67వ ఎస్.జి.ఎఫ్.రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల బ్యాడ్మింటన్ టోర్నమెంట్, సెలక్షన్‌లను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు వ్యక్తి గత ప్రతిభచాటాలని, క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్, బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షులు వాసుదేవ్‌రావు, డాక్టర్ టి.ప్రశాంత్, డాక్టర్ అంజయ్య, కౌన్సిలర్లు రామకృష్ణ, జానిపాష, ఉదయ్‌భాస్కర్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్యాడ్మింటన్ జిల్లా కోచ్ రామకృష్ణ, పిడి




కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, పిఇటిలు సైదులు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్ల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి

## - సిఐ రామలింగారెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*



వ్యవసాయ పనులు నిర్వహించుకునే రైతులు తమ వ్యవసాయ మోటార్లు,ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండి విద్యుత్ ప్రమాదాలకులోనుకాకుండా చూసుకోవాలని హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి అన్నారు.మంగళవారం ఆయన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ వ్యవసాయ మోటార్లకు ఏదైనా రిపేర్లు వచ్చినపుడు విద్యుత్ అధికారులకు తెలియజేయడం,లేదా సాంకేతిక సిబ్బందితో వాటిని బాగుచేసుకోవాలే తప్పసొంతంగా వాటిని బాగు చేసే ప్రయత్నం చేసిప్రమాదాల బారిన పడవద్దన్నారు.హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఇటీవల ముగ్గురు రైతులు ఇదేవిధంగా వ్యవసాయ విద్యుత్ ప్రమాదాలతోనే చనిపోయారని తెలిపారు.రైతులు వ్యవసాయ పనుల్లో ఉపయోగించే విద్యుత్ మీటర్లు,మోటార్లు,స్టార్టర్లు,ట్రాన్స్‌పార్మర్ల వద్ద జాగ్రత్త వహించాలన్నారు.

# సాంప్రదాయ,జానపద నృత్యాలలో ప్రతిభ


*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లోని శ్రీచైతన్య టెక్నోపాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మీనాక్షిశ్రీ సాంప్రదాయ,జానపద నృత్యాలలో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 16,17 తేదీలలో నిర్వహించిన నృత్యకార్యక్రమంలో మీనాక్షిశ్రీ పాల్గొని 30గంటలపాటు నిర్విరామంగా జరిగిన నృత్య కార్యక్రమంలో నృత్యమయూరి అవార్డును ఆమెకు నిర్వాహకులు అందజేశారు.అమేజింగ్ వరల్డ్‌బుక్ ఆఫ్‌రికార్డు,భారత టాలెంట్ రికార్డ్స్,ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ ఆకాడమీ బుక్‌ఆఫ్ రికార్డ్స్‌ల్లో ఆమె చేసిన నృత్యానికి పేరు నమోదుచేస్తూ ధృవీకరణ పత్రాలు,జ్ఞాపికలను పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్,శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపన్నుల సేవకే ఫౌండేషన్ సేవలు అకింతం

*త్రిపురారం,19డిసెంబర్,ప్రభాతవార్త:*



ఆపదలో ఉన్న నిర్భాగ్యులకు, నిస్సహాయులకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా సేవలందిస్తుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన ఉడుగుల సునీత కుమారుడు గౌతమ్ కాళ్లు,చేతులు పని చేయక అచేతనావస్థలో ఉండటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట తిరుమలగిరి (సాగర్) వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్ రెడ్డి, నాయకులు మార్తి భరత్‌రెడ్డి, అనుముల అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, నయీమ్ పాషా,శివానందరెడ్డి, గోవిందరెడ్డి, కరీం, రమేష్‌చారి, తదితరులు ఉన్నారు.

# మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం,19డిసెంబర్,ప్రభాతవార్త:*



రాజీ మార్గమే రాజమార్గం అంటూ రాజీ పడితే ఇరు వర్గాలు గెలుస్తాయనే ప్రాతిపదికన న్యాయ సేవ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కైకూరి వీరశేఖర్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 30న వివిద కేసుల్లో రాజీకి వీలున్న (మాస్క్ ధరించని, డ్రంక్అండ్ డ్రైవ్) కేసులతో పాటు తక్కువ జరిమానా వేసే కేసులన్నింటినీ ఈ మెగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. అదనపు సమాచారం కొరకు తమను సంప్రదించాలన్నారు.

# ప్రజా ఉద్యమనేతకు అశ్రునివాళి

*త్రిపురారం,19డిసెంబర్,ప్రభాతవార్త:*

కార్మిక కర్షక బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, హక్కుల కొరకు అవిశ్రాంత పోరాటం చేసిన ప్రజా ఉద్యమనేత సింగం గౌరయ్య(88) మంగళవారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందారు. సిపిఐఎం మండల కార్యదర్శి దైద శీను, సింగం గౌరయ్య మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరయ్య జీవితం ప్రజా సేవకే అంకితమని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని , స్థానిక రెడ్డీస్ ల్యాబ్‌లో పార్టీ పక్షాన కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు విష్ణు, లక్ష్మయ్య, అంజయనయ, పల్లయ్య, రామచంద్రు, తదితరులు ఉన్నారు.






# సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25న నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలను సన్నాహకంగా ఈనెల 22న ప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహించే సెమీ క్రిస్మస్‌వేడుకలను ఘనంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. స్థానిక అర్డీఓ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ 2023 సన్నాహక సమావేశంలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ నియోజవర్గస్థాయి ఫాస్టర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకలను ఎలాంటి పొరపాట్లు, అలసత్వాలు లేకుండా నిర్వహించాలన్నారు. అంతకు ముందు అర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందించే క్రిస్మస్ కానుకలను ఫాస్టర్ల అధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు అయన తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, తహాశీల్దార్లు హరిబాబు,జమీరుద్దీన్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణ/గోపాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఫాస్టర్స్, క్రైస్తవ మతపెద్దలు, సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు

# 22న ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా జట్ల ఎంపిక

## జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి ఇందిరారెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 .*

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఈనెల 22న నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినయ్ అవుట్‌డోర్ స్టేడియంలో అండర్ -19 క్రీడాకారుల జట్ల ఎంపిక జరుగుతుందని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఇందిరారెడ్డి తెలిపారు. మంగళవారం అమె స్థానికంగా మాట్లాడుతూ ఈనెల 22న ఉదయం 10గంటలకు నిర్ధేశిత ఎంపిక ప్రదేశంలో అండర్-19 విభాగంలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన బాలబాలికలు హాకీ, టెన్నికాయిట్, టగ్‌అఫ్‌వార్ క్రీడలకు బాల బాలికల జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అసక్తి గల క్రీడాకారులు బోనఫైడ్,10వ తరగతి మెమోతో హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ కె.నర్సిరెడ్డి సెల్: 9440072854ను సంప్రదించాలన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం పట్టణంలో చోటు చేసుకుంది.ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని జంగిడి యాదవబజార్‌కు చెందిన గోసుల వీరబాబు(33) కొత్వాల్‌గడ్డ సమీపంలోగల ఉప్పళ్ల లక్ష్మీనారాయణ పొలాన్ని కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారన్నారు.ఈ క్రమంలో మంగళవారం ఉదయం 9గంటల సమయంలో తను సేద్యం చేస్తున్న పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలక్ట్రిషియన్ సహాయంతో ఫీజు బిగించి తిరిగి ట్రాన్స్‌ఫార్మర్ ఆన్ చేసేందుకు హాండిల్ పట్టుకొని పైకి ఎత్తే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో కిందపడినట్లు తెలిపారు.విద్యుత్‌షాక్ తగిలిన వీరబాబును చికిత్సనిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించాడనివైద్యులు తెలిపారన్నారు. ఈ విషయంలో తండ్రి గోసుల లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

# గురుకుల విద్యను మరింత బలోపేతం: ఎమ్మెల్యే

**ఆలేరు, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):** గురుకుల విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రోజున యాదగిరిగుట్ట ఎమ్మెల్యే నివాసంలో విజన్ వివేకానంద గురుకుల ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్ ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు గురుకుల కోచింగ్ సెంటర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా మారిన విద్యను సక్రమంగా చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నడుం బిగించారని, వాటి అన్ని ప్రాతిపదికనలను సిద్ధం చేశారని పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ నిర్వాహకులు కె. కమలాకర్, నరేస్, తదితరులు పాల్గొన్నారు.



## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**నూతనకల్, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):**



బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండే విధంగా చూడాలని వారిని బయట పనులకు పంపించవద్దని సిఆర్‌పి కనకం రవీందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో బడి ఈడు పిల్లలు, బడి బయట పిల్లల సర్వే నిర్వహించి మాట్లాడారు. బడి ఈడు కలిగిన పిల్లలందరినీ తప్పక బడిలోకి పంపించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## బిఎల్ఓలు, సూపర్‌వైజర్లకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం

**నూతనకల్, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం బూత్ లెవెల్ అధికారులను, సూపర్‌వైజర్లకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం మాస్టర్ ట్రైనర్ రవీందర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ బిఎల్ఓల విధులు, ఓటరు జాబితాను ఎలా నిర్వహించాలి, అభ్యంతరాలను ఏ విధంగా నమోదు చేయాలి అనే అంశాలపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిటి శ్రీధర్‌నాయక్, బిఎల్ఓలు సూపర్‌వైజర్లు ఉన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

**ఆలేరు, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):**



దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్ అన్నారు. మంగళవారం రోజున మంతపురి గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండాలని కోరారు.

## అధికారులు విచారణ

**మోతె, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):** రాఘవపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థికి గాయాలైన సంఘటనపై మంగళవారం మండల అధికారులు విచారణ చేపట్టారు. విద్యార్థికి జరిగిన సంఘటనపై విద్యార్థితో పాటు వారి కుటుంబ సభ్యులను, గ్రామస్తులను, ప్రధానోపాధ్యాయుని సంఘటన వివరాలను అడిగి తెలుసుకుని, ఇద్దరితో అధికారులు లెటర్ రాయించుకున్నారు. సంఘటనకు కారకుడైన ప్రధానోపాధ్యాయుడి బాధ్యతలు అప్పజెప్పారు. చేపట్టిన విచారణ నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాలరావు, ఎంపీడీఓ హరిసింగ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు నిమ్మల శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలి

**తుంగతుర్తి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):**



అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను తెలుసుకుని అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, గిరిజన బాలికల గురుకుల పాఠశాల సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్‌కు ఫోన్ చేసి వెంటనే ఐదు రోజులలో అందులోని సమస్యల పూర్తి కావాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించటంపై సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్ని కార్యాలయాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## విధులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

**త్రిపురారం,19డిసెంబర్,(ప్రభాతవార్త):**



ప్రజాస్వామ్య పునాదికి మూలమైన ఎన్నికల వ్యవస్థలో కీలకమైన ఓటరు నమోదు ప్రక్రియ విధులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బూత్‌స్థాయి అధికారులు,పర్యవేక్షకుల శిక్షణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే బూత్ స్థాయి అధికారులు నియమిత పర్యవేక్షకుల పర్యవేక్షణలో అర్హత గల వారందరూ ఓటర్లుగా నమోదు కావడంతోపాటు నిర్దిష్టమైన ఆధారాలతో అనర్హులను తొలగించాలన్నారు. శిక్షణ కార్యక్రమం నిర్వాహకులు మహిపాల్ శ్రీనివాస్ , పాపిరెడ్డిలు మాట్లాడుతూ01,జనవరి 2024నాటికి 18ఏళ్ల నిండిన వయోజనులందరూ సంబంధిత బిఎల్ఓల గాని, ఆన్‌లైన్‌లో సైతం తమ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు గాదె సైదులు, గుండెబోయిన సైదులు యాదవ్, వంగూరి ఝాన్సీ,జరీనా , ఫాతిమా,వట్టల నరసింహ,తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ షేక్ షహనాజ్ కరీముల్లా

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త)**



నేరేడుచర్ల మున్సిపాలిటీ 3వవార్డు కౌన్సిలర్ షేక్ షహనాజ్ కరీముల్లా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా మండల,పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొనతం చినవెంకటరెడ్డి,నూకల సందీప్‌రెడ్డిలు కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్,బైరెడ్డి జితేందర్‌రెడ్డి,రణపంగ నాగయ్య,కాంగ్రెస్ నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి,ం చకొండ అజయ్,రాచకొండ పద్మ,కొణతం రాంరెడ్డి,ఖాజా వలి,మచ్చ శ్రీను,రావ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**తుంగతుర్తి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** గురుకులాలల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సంబంధిత ప్రిన్సిపాల్ సమస్యలను తెలియపర్చగా తక్షణమే స్పందించి ఎమ్మెల్యే మందుల సామేల్ ఫోన్లో సంబంధిత సూర్యాపేట డిఈఓ అశోక్ ఫోన్ చేసి తక్షణమే రావాలని కోరగా, హుటాహుటిన డిఈఓ కస్తూర్బా గాంధీ బాలకల పాఠశాలను సందర్శించి పిల్లలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌కు తెలియపర్చగా వారం రోజుల్లో పాఠశాలలో నెలకొన్న సమస్యలను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తాను నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తెప్పించి పనులు జరుగుటకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిన లింగయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మౌనిక పాల్గొన్నారు.



# తేనెటీగల పెంపకం రైతు ఆదాయ వనరుగా విస్తరించాలి

**-రాజాపేటలో జిల్లా స్థాయి శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణ**
**-పాల్గొన్న విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, వ్యవసాయ శాఖ అధికారులు**
**-ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లా రైతులు**




రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శాస్త్రీయ తేనెటీగల పెంపకం అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అఖిలభారత సకశేరుక చీడల యాజమాన్య సంస్థ, రాజేంద్రనగర్ హైదరాబాద్ ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహ పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నాగర్ కర్నూల్ జిల్లా డాక్టర్ ఎం.మల్లారెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ వి.సునీత, డాక్టర్ అరుణ, యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ మధు శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారిని కే.అనురాధ, సహాయ వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి, దేవ్ సింగ్, బీ.వెంకటేశ్వర్లు, రాజాపేట గ్రామ సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, ఆత్మచైర్మన్ ఏం.వెంకటేశ్వర్ రెడ్డి, రాజాపేట మండల వ్యవసాయాధికారిని కే.మాధవి, రాజాపేట మండలం వ్యవసాయ విస్తీర్ణాధికారులు నారాయణ, అంజయ్య, ప్రిణీత, భవ్యత, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లా రైతులు సుమారు 250 మంది పాల్గొన్నారు. ముఖ్యఅతిథి సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి మాట్లాడుతూ.. తేనెటీగల పెంపకం రైతులకు ఆదాయ వనరుగా జిల్లావ్యాప్తంగా విస్తరించాలన్నారు. తేనెటీగలు పరపరాధ సంపర్కంలో

# గురుకుల పాఠశాలలో 4వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తులకు ఆహ్వానం

రాజాపేట (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వము నిర్వహిస్తున్న సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 4వ తరగతి నందు ప్రవేశానికై అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ రీజనల్ కోఆర్డినేటర్ రజని తెలిపారు. మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, టీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్, ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్‌ఈఐఎస్, టీఆర్‌ఈఐఎస్‌లచే నిర్వహించబడుతున్న పాఠశాలల్లో 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశం కొరకై ప్రవేశ పరీక్షను 11.02.2024 నాడు ఎంపిక చేయబడిన పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడునని యాదాద్రి రీజియన్ టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, ప్రాంతీయ సమన్వయ అధికారి రజని తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని ఈ నెల 18వ తేదీ నుండి వచ్చే నెల జనవరి 6వ తేదీ వరకు ఆన్లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. 2023-24 విద్యాసంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఇందుకు అర్హులు. మరిన్ని వివరాలకై సొసైటీకి చెందిన వెబ్సైట్ నందు లేదా సమీపమునందు గల పాఠశాల నందు సంప్రదించవలసిందిగా ప్రకటనలో తెలిపారు.



# మోత్కూర్‌లో అమరుల స్మారక భవనం నిర్మిస్తాం

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని కళాపోతను ప్రాంగణంలో అమరుల స్మారక భవనం నిర్మించి షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మించి అమరుల చిహ్నంగా తెలంగాణ గుర్తింపుగా రూపుదిద్దుతామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. మోత్కూర్‌లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే తెలంగాణ ఉద్యమానికి శ్రీకాంత్ ఆచారి చేసినా త్యాగఫలితానికి అమరుల భవన నిర్మించి వారు త్యాగాలను గుర్తు చేసుకుంటామని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో దీన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మోత్కూర్ నుండి జనగాం వెళ్లే దారిలో మోత్కూర్ బికేరువై డబుల్ బ్రిడ్జి నిర్మిస్తామని తెలిపారు. రెండు పనులకు ఒకేసారి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో శంకుస్థాపన చేయిస్తానని, మోత్కూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా మార్చి భవిష్యత్తులో మోత్కూర్‌ను నియోజకవర్గానిగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జామ చెట్ల బావి వరకు కొండాపురం వరకు సిసి రోడ్డు పనులు నిర్మించి రామవరం కూడా ఆర్ అండ్ బి సహకారంతో తారు రోడ్డు నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఎమ్మెల్యే సామేల్‌ని సన్మానించిన పాలడుగు గ్రామ కాంగ్రెస్ నాయకత్వం

మోత్కూర్ (ప్రభాతవార్త):

గత మాసంలో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడి ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించి పోల్లు పొల్లుగా సుమారు 52వేల మెజారిటీతో విజయ దుందుభి మ్రోగించి, తొలిసారి తన సొంతగడ్డకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహంలో మంగళవారం మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామ కాంగ్రెస్ నాయకత్వం ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కంల వీరయ్య, సీనియర్ నాయకులు జెళ్ళ నందేవ్, కొంపెల్లి గొరయ్య, అంతటి భగవంతు, కొసన ఉప్పలయ్య, బద్దం సత్తిరెడ్డి, బొంత నర్సిహ్మ, శ్రీకాంత్, మహేష్, వెంకట్, పురుషోత్తం, ఇద్దయ్య, పుష్పేష్ తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి వార్త

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి గృహంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, శ్రీ అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, నైవేద్యం, మహా హారతి, అనంతరం పడిని వెలిగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి గురుస్వాములు పెండెం శ్రీనివాస్, నాగరాజు తుర్కపల్లి గురుస్వాములు తిప్పారం నాగ, బ్రహ్మం, రాజు గౌడ్, సిద్ధయ్య చారి, గణేష్, రాజు, ఉదయ్, శ్రీనివాస్, వినోద్, కిరణ్, బాలకృష్ణ, కార్తీక్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, నాయకులు సింగం వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ జూపల్లి గోరేనాథ్, వార్డు సభ్యులు మాదాపురం కృష్ణ, జాగిల్లపురం రాజయ్య, మాజీ వార్డు సభ్యులు జాగిల్లపురం భూమయ్య, దాసరి గురు శ్రీశైలం, జాగిల్లపురం సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించుకున్న ఎంపీటీసీ

తుర్కపల్లి (ప్రభాతవార్త):



ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గెలిచినందుకు తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యదవ్ తిరుపతి వెంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో పని చేసి బీర్ల ఐలయ్య గెలుపుకు ప్రత్యేక కృషి చేశానని అన్నారు. ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య గెలవాలని ఏడుకొండల స్వామికి మొక్కుకున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య గెలవడంతో మంగళవారం మొక్కు తీర్చుకున్నారని అన్నారు. శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆలేరు ప్రజలు బాధలు తీర్చేలా ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు

# ప్రభుత్వ విప్‌ను సత్కరించిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేటకు చెందిన ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సందెల బాలరాజు మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శాలువా పుష్ప గుచ్ఛంతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



# వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి

## -ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి కోటాచలం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం ఆదేశించారు.ఆయన మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని,వార్డులను,ల్యాబ్ ఫార్మసి గదులను,హోమియోక్లినిక్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రసవాలకు ప్రభుత్వ ఆస్పత్రికి రావాలని సూచించారు.దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో మందులు అందించాలని కోరారు.ఆస్పత్రిలో ప్రసవించిన మహిళలను పరిశీలించి ఆహారపు అలవాట్లను మార్చుకొని ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు,బెల్లంపట్టీలు,తాజా పండ్లు తీసుకొని రక్తహీనత రాకుండా చూసుకోవాలన్నారు.ఐరన్ శాతం తక్కువగా ఉంటే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఐరన్ సుక్రోజు ఇంజక్షన్లు వాడాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నేడు నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 47మంది మహిళలను పరీక్షలు చేసి అవసరమైన



25మంది మహిళల రక్త నమూనాలను సేకరించిసూర్యాపేటలోని టిహబ్‌కు పంపించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పున్న నాగిని,డాక్టర్ ఆర్.శృతి,కమ్యూనిటి హెల్త్‌ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్,సూపర్‌వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి,వైద్యఆరోగ్యసిబ్బంది జయమ్మ,త్రినాథ్,జగదీశ్వర్ ,హేమలత,రమాదేవి,భూలక్ష్మి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గృహానికి అయోధ్య అక్షింతలు

## ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ సత్యనారాయణ

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రతి గృహానికి అయోధ్యలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ అక్షింతలను అందజేయాలని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ సత్యనారాయణ కోరారు.ఆయన మంగళవారం నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతల కలశాల ఊరేగింపు సన్నాహక సమావేశంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంచాలక్ అంకతి అప్పయ్యతో కలిసి పాల్గొని మాట్లాడుతూ నవంబర్ నెలలో అయోధ్యలో ప్రత్యేక పూజలు చేసిన అక్షింతలుదేశంలోని అన్ని రాష్ట్రాలకు,జిల్లాలకు వచ్చాయని ఈనెల 15న మండలకేంద్రాలకు అందజేసినట్లు తెలిపారు.అక్షింతల కలశాలను నేరేడుచర్ల పట్టణంలోఅంగరంగ వైభవంగా సమిష్టిగా ఊరేగింపు నిర్వహించాలని అన్నారు.ఊరేగింపు అనంతరం ప్రతి గృహానికి అక్షింతలు చేరవేయాలని కోరారు.హిందు సమాజాన్ని చైతన్యపరిచి శక్తివంతంగా రూపొందించాలన్నారు.అనంతరం ఈనెల 26న అక్షింతల కలశాలను నేరేడుచర్ల పట్టణంలోని అన్ని వీధుల్లో వైభవంగా ఊరేగింపు చేయాలని సన్నాహక సమావేశంలో నిర్ణయించారు.ఈ ఊరేగింపును అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కరసేవకులు



తాళ్ల రమేష్,పారేపల్లి అశోక్,ఉరిమల్ల రామ్మూర్తిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి,మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి,ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు,మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు రాచకొండ రామమోహన్‌రావు,ధూపదీపనైవేద్య రాష్ట్ర అధ్యక్షుడు అన్నంబొట్ల ఫణికుమారశర్మ,మెట్టు వేణుగోపాల్‌రెడ్డి,కొణతం కృష్ణారెడ్డి,కొణతం ఆదిరెడ్డి,కొణతం సీతారాంరెడ్డి,బాల వెంకటేశ్వర్లు,నరికొప్పుల నాగేశ్వరరావు,పాల్వాయి గోపాలకృష్ణ,వీరవల్లి శ్రీలతకోటేశ్వరరావు,గెల్లి మహాలక్ష్మి,మాశెట్టిమోహన్,పోరెడ్డి శ్రీరాంరెడ్డి,తాటికొండ శ్రీనివాసరెడ్డి,కొణతం నాగిరెడ్డి,గెల్లి శ్రీనివాస్,తాళ్లూరి సాయి,యర్రసింగ్ నారాయణ,రావుఎ.కె.సుమంత్,రాచకొండ శ్రీనివాసరావు,ఎం.శ్రీనివాస చారి,శ్రీరాములు,మెట్టుమధు,గొల్ల సుధాకర్,శంకరరెడ్డి,వినాయకరావు,నక్కగిరి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మూడవరోజు ధనుర్మాస పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో ధనుర్మాసం మూడవరోజు సందర్భంగా సుప్రభాతసేవ,ఆరాధన, గోదాదేవి అమ్మవారికి అభిషేకం,అష్టోత్తర శతనామావళి,గోత్ర నామాలు,సేవాకాలం,ఆరగింపుతోపాటు స్వామివారికి అమ్మవారికి ఆళ్వారులకు మంగళశాసనాలు నిర్వహించారు.అలాగే దేవాలయం ప్రాంగణంలో పల్లకీసేవ అనంతరం తీర్థప్రసాదాలవినియోగం నిర్వహించారు.అదేవిధంగా దేవాలయంలోని క్షేత్రపాలకులు శ్రీఆంజనేయస్వామివారికి 7వ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో ఈవో ఎంపి లక్ష్మణ్‌రావు,దేవస్థానం చైర్మన్ గండు సైదులు,ధర్మకర్తలు సురభి కుషేల్,గువ్వల కిష్టయ్య,అర్చకులు



ముదుంబై హరీష్‌కు మారాచార్యులు,మనోహరాచార్యులు,పూరణ్ణ,కనకయ్య,లింగయ్య, ఎల్లయ్య,గోవిందరెడ్డి, శ్రీలక్ష్మి,కింగ్‌గౌడ్,రమేష్,ఉపేందర్,భక్తులు పాల్గొన్నారు.

# శివాలయం హుండీ ఆదాయం లెక్కింపు

## - రూ.81,370లు ఆదాయం

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి సిహెచ్.వెంకటనారాయణ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.హుండీని లెక్కించగా రూ.81,370లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.ఈసందర్భంగా ఈవో గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ ఈ ఆదాయము 4నెలల 20రోజులకు కారీక్రమానంతో కలిపి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్,ధర్మకర్తలు శ్రీనివాసాచారి,రాజు,పుష్పలత,గుండా రమేష్,ఎనుగుపాటి అశోక్,సురేష్,ఆలయ అర్చకులు రెంటాల రవిశర్మ,సుబ్రహ్మణ్యశర్మ,ఆలయసిబ్బంది శ్రీనివాసరావు ,సీత,నరసింహారెడ్డి,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల పట్టణ సమస్యలు పరిష్కరించాలని వినతి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణ సమస్యలు పరిష్కరించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ అశోక్‌రెడ్డికివినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా హుజూర్‌నగర్ డివిజన్ కన్వీనర్ వాసా పల్లయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీపరిధిలో15వ వార్డుకు సంబంధించి మురికి కాలువలు,వాటిని శుభ్రం చేయడం,జాన్‌పహాడ్ రోడ్డుకు సంబంధించి కాలువ,పార్కింగ్‌సంబంధించి సక్రమమైన రీతిలో 33 ఫీట్ల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా హుజూర్‌నగర్ రోడ్డులోని అట్టాల ఫ్యాక్టరీ వద్ద శ్రీను హోటల్‌ద్వారా వచ్చే వృధా నీటి సమస్యను పరిష్కరించని ఎడల పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సయ్యద్‌హుస్సేన్,కోశాధికారి వాసా కరుణాకర్,పావ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అష్టదళ పాదపద్మారాధన

మేళ్ళచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవిసమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అష్టదళ పాదపద్మారాధన,శ్రీగోదా లక్ష్మి అమ్మవారికి అష్టోత్తరశతనామాలతో కుంకుమార్చనలు,స్వామివారికి పంచామృత అభిషేకములు,శ్రీగోదాదేవి రచించిన పాశురపం తమలపాకులతో అర్చనలు,అభిషేకములు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు అధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

# లే అవుట్ స్థలాలు ఆక్రమిస్తే కఠినచర్యలు

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త



హుజూర్‌నగర్,నేరేడుచర్ల మున్సిపాల్టీల అక్రమ లే అవుట్‌ల విషయంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం సూర్యాపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రియాంక హుజూర్‌నగర్‌లోని లే అవుట్‌ల స్థలాలను పరిశీలించి అనంతరం ఆర్డీవో కార్యాలయంలో రెండు మున్సిపాల్టీలకు చెందిన మున్సిపల్ కమీషనర్లు,తహసిల్దార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ లే అవుట్‌లను గుర్తించడం కోసం హుజూర్‌నగర్,నేరేడుచర్ల తహసిల్దార్లు మరియు సర్వేయర్లతో టీంలను ఏర్పాటు చేసివాటిని పర్యవేక్షించాలని ఆర్డీవోను ఆదేశించారు.లేఅవుట్‌లోభాగంగా మున్సిపల్ కమ్యూనిటీ కోసం కేటాయించిన 10శాతం స్థలంలో పట్టణ ప్రకృతివనంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.లే అవుట్ స్థలాలు ఆక్రమిస్తే ఎలాంటి వారిపై అయిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి,హుజూర్‌నగర్,నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాసరెడ్డి,వెంకటేశ్వర్లు,హుజూర్‌నగర్,గరిడేపల్లి తహసిల్దార్లు నాగార్జునరెడ్డి,బండ్ల కవిత,మఠంపల్లి డిటి సత్యనారాయణ,మున్సిపల్ మేనేజర్‌యాకూబ్ పాషా,టి.పి.బి.ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామెల్‌ను కలిసిన నాగారం కాంగ్రెస్ నాయకులు

*నాగారం 19 ప్రభాతవార్త*

తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌ను నాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి దాదాపు 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకటఖిక్షం, గ్రామశాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ, ఎలుక కర్ణాకర్, గద్దల సైదులు, కొలిపాక సాయి. పాల్వాయి పరుశరాములు, ఆవుల నరేష్, బైరబోయిన మహేష్, చంద్రశేఖర్, వెంకన్న, మహేష్, రమేష్, చిప్పలపల్లి



రాజు, సోమయ్య, ముత్తయ్య, వెంకటయ్య, వెంకన్న, వీరయ్య, కృష్ణ, బాబు, మధు, నరేష్, ఉమేష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ 13వ విడత సామాజిక తనిఖీ

*శాలిగౌరారం 19 ప్రభాతవార్త*

శాలిగౌరారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. డిఆర్‌డిఓ అసిస్టెంట్ ప్రోగ్రాం డైరెక్టర్ నవీన్ మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామాలలో ఉపాధి పనులు సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. 2021 నుండి 2023 సంవత్సరానికి గాను సామాజిక తనిఖీ నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల అనుసారం అడిషనల్ డిఆర్‌డిఏగా సామాజిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. 24 గ్రామాల్లో కలిపి 1961, 410 రికవరికి మనం ప్రతిపాదించడం జరిగింది. 21 వేల రూపాయలను వారికి పెనాల్టీ విధించడం జరిగింది. సీనియర్‌గా ఉన్న అంశాల మీద విచారణ చేయడానికి వారికి షోకాస్ నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. 12 అంశాల మీదుగా ఆరుగురు అధికారులకు షోకాస్



నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. 15 రోజుల్లోగా వారు వారికి వచ్చిన షోకాస్ నోటీసు ప్రకారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. వారి మీద అవకతవకలు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ అసిస్టెంట్ ప్రోగ్రాం డైరెక్టర్, ఎంపిడిఓ, ఎంపిపి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఏపిఓ, ఎంపిఓ, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్ ప్రభుత్వంపై పలు రకాల విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారం చేపట్టి 20 రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చి ప్రతి డిపో నుంచి ఆ బస్సుల సంఖ్యను తగ్గించి మహిళలు ఇబ్బంది పడే విధంగా బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురుచూసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ రైతుల రుణమాఫీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ పొందిన రైతులు మళ్లీ కొత్తగా రుణాలు తీసుకోవాలని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9వ తేదిన ఆ రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి నేడు మీరు ముఖ్యమంత్రి కుర్చీని అధిరోహించి సుమారు 20 రోజులు గడుస్తున్న మీరు చెప్పిన 9వ తేది పోయి నేడు 20వ తేది వస్తున్న రైతుల యొక్క రుణాలు మాఫీ కాలేదని తెలిపారు. ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతుల యొక్క రుణాలను



మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి పార్టీ రైతుల తరపున అను నిత్యం పోరాడుతుందని తెలియజేశారు

# ఎమ్మెల్యేను కలిసిన స్థానిక నాయకులు

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



తుంగతుర్తి శాసన సభ్యులుగా గెలిచి మొదటిసారిగా తిరుమలగిరికి విచ్చేసిన సందర్భంగా మందుల సామెల్‌ను తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి సన్మానం చేశారు. సన్మానం చేసిన వారిలో మాజీ వైస్ ఎంపిపి సుంకరి జనార్ధన్, 4వ వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, కందుకూరి లక్ష్మయ్య, తిరుమని యాదగిరి, హీరునాయక్, కృష్ణనాయక్, కస్తూరి ప్రభాకర్, దాచేపల్లి వెంకన్న, పేరాల బాలకృష్ణ, మల్లెపాక సంపత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన పిఆర్‌టియు మండలశాఖ

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



మండల పిఆర్‌టియు నాయకులు తుంతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌ను పిఆర్‌టియు టిఎస్ మండలశాఖ నాయకులు ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి తిరుమలగిరికి వచ్చిన సందర్భంగా కలిసి శాలువాతో సన్మానించారు. తిరుమలగిరి మండలశాఖ పక్షాన అభినందనలు తెలిపిన వారిలో ఎంఈఓ శాంతయ్య, పిఆర్‌టియు మండల కార్యదర్శి అశోక్‌రెడ్డి, రాజు, ఎస్వి వెంకన్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మండలానికి చేరిన అయోధ్య రాముడి అక్షింతలు

*నాగారం 19 ప్రభాతవార్త*

అయోధ్యలో జనవరి 22న ప్రారంభించబోయే రామ మందిర నిర్మాణాన్ని పురస్కరించుకోని పంపిణీ చేస్తున్న అక్షింతలు మంగళవారం నాగారం మండలానికి చేరుకున్నాయని ధర్మ జాగరణ కమిటీ సభ్యురాలు జక్కుల అలివేలు మంగ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 1 ఫణిగిరి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని 14 గ్రామాలకు 14 కలశాలను పంపించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి గడప గడపకు అయోధ్య రామాలయ అక్షింతలు చేరుకునేలా చర్యలు చేపడుతున్నామని దానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు.






# లంబాడా సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో బాలునాయక్‌కు స్థానం కల్పించాలి

*కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త*



లంబాడా సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో బాలునాయక్‌కు స్థానం కల్పించాలని లంబాడీలా ఐక్య వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కొర్ర నాగరాజ్ నాయక్ (బంజారా ఐక్య వేదిక) అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం చాలా వెనకబడిన నియోజకవర్గమని ఈ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన బాలునాయక్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పిస్తే ఈ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద లంబాడీలకు మంత్రి వర్గంలో సామాజిక వర్గమైన చోటు కల్పించి ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించాలన్నారు. రాష్ట్రంలో లంబాడీల అత్యధిక జనాభా శాతం ఉన్న 60 నియోజకవర్గాలలో మాత్రమే కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిందని తెలిపారు. రాష్ట్రంలో గిరిజన లంబాడీలు ఎవరి పక్షాన ఉంటే ఆ ప్రభుత్వ ఏర్పాటు తథ్యమన్నారు. రాష్ట్రమంతటా బంజారా ప్రజలు ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి విశ్వాసాన్ని చాటుకున్నారని అన్నారు. ఆదివాసి గిరిజన బతుకుల్లో మార్పు దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. గెలుపొందిన గిరిజన ప్రజా ప్రతినిధులు అందరూ ఐక్యంగా ఉంటూ ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటూ గెలిచిన ఆదివాసి గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుండెపోటుతో గీత కార్మికుడు మృతి

*శాలిగౌరారం 19 ప్రభాతవార్త*



శాలిగౌరారం మండలం ఎన్‌జి. కొత్తపల్లి గ్రామానికి చెందిన బొల్లేపల్లి శంకర్‌గౌడ్(40) వృత్తి రీత్యా గీత కార్మికుడు. గీత పనిలో భాగంగా మంగళవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కే క్రమంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆర్థికంగా వెనకబడిన మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

# జ్యోతిష్య పండితుడు శేషభట్టర్ లక్ష్మణమూర్తికి అవార్డు

*శాలిగౌరారం 19 ప్రభాతవార్త*




నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితుడు డాక్టర్ శేషభట్టర్ లక్ష్మణమూర్తికి విశిష్ట మహర్షి జైమిని సన్మాన్-2023 అవార్డును అందుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో గల విక్రమ విశ్వ విద్యాలయంలో రెండు రోజులుగా జరిగిన అంతర్జాతీయ జ్యోతిష్య మహాదివేశన్ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉజ్జయిని మేయర్ ముఖేష్ తత్వాల్, మున్సిపల్ ఛైర్మెన్ కౌసల్య దేవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. లక్ష్మణమూర్తి గతంలో పలు అవార్డులను అందుకుని ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన లక్ష్మణమూర్తిని పలువురు అభినందించారు.

## మేడి సాయిలు మృతికి ఎమ్మెల్యే వీరేశం నివాళి

*కట్టంగూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఉపాధ్యాయుడు మేడి శ్రీనివాస్ తండ్రి మేడి సాయిలు అనారోగ్యంతో మృతిచెందడంతో మంగళ వారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళులర్పించారు. ఈసందర్భంగా సాయిలు మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి, పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగు లింగయ్య, మిట్టపల్లి శివశంకర్, గంజి శంకర్



ప్రసాద్, విద్యాకమిటీ చైర్మన్ మేడి శంకర్, వార్డు సభ్యులు ఊట్కూరు శ్రీను, గోషిక అంజన్‌కుమార్, నమ్ముల యాదయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చల వెంకన్న,ముక్కాముల శేఖర్,పోగుల చంద్రయ్య,ఐతగోని సైదులు,మేడి చిన్నబాబు, మేడి విజయ్, మైనం అంబేద్కర్,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన హెచ్ఎం నర్సింగరావుకు ఘన సన్మానం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా ప్రధానోపాధ్యాయులుగా స్కూల్ కాంప్లెకన్స హెచ్ఎంగా విధులు నిర్వహించిన చెన్నూరు నర్సింగరావు ఇటీవల బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లా తుప్రాన్‌పేటకు వెళ్ళారు. ఈ నేపథ్యంలో మంగళవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాదం భిక్షపతి, మండల అధ్యక్షులురేబల్లి శరత్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, కార్యవర్గ సభ్యులు గరిషె అంజయ్య, పంతంగి కరుణాకర్‌గౌడ్, జయంతిమాల తదితరులు పూలదండ వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనతో ఉన్న అనుబంధాన్ని సేవలను కొనియాడారు.

## విద్యుదాఘతంతో పూరిగుడిసె దగ్ధం

*కట్టంగూర్,డిసెంబర్ 19, ప్రభాతవార్త*

విద్యుదాఘాతానికి గుడిసె దగ్ధమై ఆస్తి నష్టం సంభవించిన సంఘటన మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీశైలం కాలనీ వద్ద చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్మనబోయిన చిన్నబిక్షంనకు చెందిన గుడిసెలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం జరిగింది. అందులోవున్న రూ.50వేల నగదుతోపాటు, 3తులాల బంగారం, పట్టాదారు పాసుపుస్తకాలు, బియ్యం, వంటసామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శ్రీనివాస్‌రావు మృతికి ఎమ్మెల్యే వీరేశం సంతాపం

*నకిరేకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వార్డుకి చెందిన బిచినేపల్లి శ్రీనివాస్‌రావు (ఉపాధ్యాయుడు) అనారోగ్యంతో మరణించగా వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఓదార్చారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకి చెందిన మొరిశెట్టి జగన్నాథం గారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొండ యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నకిరేకల్ పట్టణానికి చెందిన ఎండి రహీం గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగ వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

*కట్టంగూర్,డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని శ్రీఉమా నాగలింగేశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన శివస్వాముల మండల పూజ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్‌శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు యర్కల శ్రీనివాస్‌గౌడ్‌స్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్, గంజి శంకర్‌ప్రసాద్, గోశిక అంజన్‌కుమార్, పోగుల చంద్రయ్య, బుచ్చాల వెంకన్న, ఐతగోని మల్లిఖార్జున్‌గౌడ్ శివస్వాములు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని మృతికి సంతాపం

*నకిరేకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణం పటేల్ నగర్ లో ఉపాధ్యాయుడుబిచినేపల్లి శ్రీనివాస రావు మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు దైద రవీందర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొరిశెట్టి జగన్నాథం మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట పలువురు కా ంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో నిత్యఅన్నదానం

*నకిరేకల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో పెద్ద చెరువు ప్రక్కన శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా నగరికల్ పట్టణానికి చెందిన నాతి సైదులుగౌడ్ శైలజ దంపతులు,బుసిగంపల కన్నయ్య గౌడ్ నాగలక్ష్మి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్ రెడ్డిస్వామి, ఆరాల వెంకటేశ్వర్లు స్వామి, నారి రామచంద్రస్వామి, శేషరాజుపల్లి వీరస్వామి, గోపిశెట్టి గిరి స్వామి, శివరామకృష్ణ స్వామి, రావిరాల దయాకర్ స్వామి, చింతల యాదయ్య, స్వామి కదిరి, రమేష్ స్వామి, నారి నగేష్ స్వామి ,జగదీష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేడి సాయిలు మృతికి పలువురి పలువురి సంతాపం

*కట్టంగూర్,డిసెంబర్ 19, ప్రభాతవార్త*




అంబేద్కర్‌నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడి సాయిలు మృతి చెందడం పట్ల వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కానుగు లింగయ్య, మిట్టపల్లి శివశంకర్, గంజి శంకర్‌ప్రసాద్,విద్యాకమిటీ చైర్మన్ మేడి శంకర్, వార్డు సభ్యులు ఊట్కూరు శ్రీను, గోషిక అంజన్‌కుమార్, నమ్ముల యాదయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చల వెంకన్న,ముక్కాముల శేఖర్,పోగుల చంద్రయ్య,ఐతగోని సైదులు,మేడి చిన్నబాబు, మేడి విజయ్, మైనం అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిల్ బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- సుబేదారి:*



కాజీపేటలోని 61వ డివిజన్ కార్మిల్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఫాస్టర్ నల్ల డేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంల

## ఎంపీటీసీ సక్కుబాయిని పరామర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి రాజిరెడ్డి

*బచ్చన్నపేట, డిసెంబరు 19 ప్రభాతవార్త :*



మండలం లోని పడమ టికేశ్వాపూర్ ఎంపీటీసీ సభ్య రాలు సక్కుబాయి ఇటీవల గుండెపోటుకు గురై హైదరా బాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందు తుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి ఆమెను పరామర్శించారు. ఆమె త్వరగా కోలు కోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆమె ఆరోగ్యం విషయమై ఆమెకుమారుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డిని ఆయన అడిగి తెలుసుకున్నారు.

# తేనెటీగల పెంపకం రైతు ఆదాయ వనరుగా విస్తరించాలి: డాక్టర్ ఎం.మల్లారెడ్డి




రాజాపేటలో జిల్లా స్థాయి శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణ
పాల్గొన్న విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, వ్యవసాయ శాఖ అధికారులు
ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లా రైతులు



**రాజాపేట ప్రభాతవార్త :** రాజాపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శాస్త్రీయ తేనెటీగల పెంపకం అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అఖిలభారత సకచేరుక చీడల యాజమాన్య సంస్థ, రాజేంద్రనగర్ హైదరాబాద్ ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహ పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నాగర్ కర్నూల్ జిల్లా డాక్టర్ ఎం.మల్లారెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ వి.సునీత, డాక్టర్ అరుణ, యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ మధు శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారిని కే.అనురాధ, సహాయ వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి, దేవ్ సింగ్, బీ.వెంకటేశ్వర్లు, రాజాపేట గ్రామ సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, ఆత్మచైర్మన్ ఎం.వెంకటేశ్వర్ రెడ్డి, రాజాపేట మండల వ్యవసాయాధికారిని కే.మాధవి, రాజాపేట మండలం వ్యవసాయ విస్తీర్ణాధికారులు నారాయణ, అంజయ్య, ప్రణీత, భవ్యత, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లా రైతులు సుమారు 250 మంది పాల్గొన్నారు. ముఖ్యఅతిధి సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి మాట్లాడుతూ.. తేనెటీగల పెంపకం రైతులకు ఆదాయ వనరుగా జిల్లావ్యాప్తంగా విస్తరించాలన్నారు. తేనెటీగలు పరపరాధ సంపర్కంలో తోడ్పడి అన్ని పంటల దిగుబడిని పెంపొందిస్తుందన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తేనెటీగల జాతులు రకాలు మంచి లక్షణాలున్న తేనెటీగల పెంపకానికి అవసరమైన పరికరాలు మంచి స్థలాన్ని ఎంపిక, తేనె పట్టుల యాజమాన్యం గురించి వివరించారు. మరో శాస్త్రవేత్త ఐ.అరుణ మాట్లాడుతూ.. పంటలను నష్టపరుస్తున్న కోతుల, అడవి పందుల, పక్షుల బెడద నుండి పంటలను కాపాడుకునే పద్ధతులను వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. వరి నారు మడిలో నారు పీకే వారం రోజుల ముందు 500 గ్రాముల కార్బో ఫ్యూరన్ 3జి గుళికలను రెండు గంటల నారుముడిలో వేసుకొని కాండం తొలిచే పురుగును నివారించాలన్నారు. నాటిన 15 రోజులకు ఎకరానికి 10 కిలోల కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను వేసుకొని కాండం తొలిచి పురుగును నివారించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారిని కే.అనురాధ మాట్లాడుతూ.. వరిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు పొందాలన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి మాట్లాడుతూ.. వరికి ప్రత్యామ్నాయంగా పప్పు దినుసు, నూనె గింజల పంటలను పండించాలన్నారు. రాజాపేట వ్యవసా అధికారిని కే.మాధవి మాట్లాడుతూ.. సేంద్రీయ ఎరువుల వాడకాన్ని రైతులు పెంచాలన్నారు. చివరగా గ్రామ సర్పంచ్, ఎంపీప, రైతు సమన్వయ సమితి



అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమ నిర్వాహణ పట్ల పాల్గొన్న అతిధులందరూ ప్రత్యేకంగా సంతోషం వ్యక్తం చేసి వ్యవసాయాధికారిని మాధవి, ఏఈఓల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం నిర్వహణ బాగుందని కితాబిచ్చారు. ఇలాంటి నిర్వాహణతో లక్ష్యాలు నెరువేరుతాయి అన్నారు. పాల్గొన్న అతిథులకు పూల మొక్కలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు ప్రత్యేక జూట్ బ్యాగులను అందజేశారు. సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఈ-కేవైసీ నిరంతర ప్రక్రియ



**మర్రిగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నేపథ్యంలో ఈ కేవైసీ చేసుకునేందుకు వినియోగదారులు భారీగా గ్యాస్ ఏజెన్సీల ముందు భారీగా బారులు తీరుతున్నారు. ఈ సందర్భంగా గ్యాస్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కేవైసీ అనేది నిరంతర ప్ర క్రియ అనేది నిరంతర ప్రక్రియ అని, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 గ్యాస్ సిలిండర్ అందజేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సబ్సిడీ వంటగ్యాస్ పొందడానికి ఈ కేవైసీ పొందడానికి ఎలాంటి సంబంధం లేదని నిర్వాహకులు పేర్కొంటున్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్ పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి విధి విధానాలు ప్రకటించలేదని, సంయమనం పాటించాలన్నారు. గ్రామాల్లో వంటగ్యాస్ సిలిండర్‌లు సరఫరా చేసే డెలివరీ బాయ్స్, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఈ కేవైసీని చేయించుకోవచ్చని, ఇది నిరంతరం ప్రక్రియ అని, ఎలాంటి గడువు తేదిని విధించలేదని స్పష్టం చేస్తున్నారు. లబ్దిదారులు వినియోగదారులు, గ్యాస్ నిర్వాహకులకు సహకరించి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# సిసి రోడ్డు వేశారు..మట్టిని మరిచారు



**మునుగోడు డిసెంబర్ 19 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని రామకృష్ణాపురంలో గత నాలుగు నెలలక్రితం ఒక ప్రైవేట్ కంపెనీ తమ సిఎస్ఆర్ బడ్జెట్‌నుండి వీధులలో సిసి రోడ్డువేశారు. కానీ సిసి రోడ్ల సైడ్లవెంట మట్టిని పోయడం మరిచారు. మినీ అంగన్వాడి స్కూల్ వద్ద సిసిరోడ్డును ఎత్తులో వేయడం వల్ల సూ క్లకు వెళ్లే విద్యార్థులు సిసిరోడ్ దిగి ఎక్కడంలో ఇబ ్బందులకు గురవుతున్నారు. సిసి రోడ్డు హడావిడిగా వేయడంతో స్కూల్‌లోకి అంగన్వాడి సరుకులు తీసుకెళ్లడానికి నరకయాతన పడుతున్నారు. సిసి రోడ్ల వెంట మట్టిని పోయకపోవడంతో తమ నివాసాల్లోకి పత్తిపంట, వాహనాలను లోపలకు తీసుకు వెళ్లలేకపోతున్నామని వెంటనే సిసిరోడ్ల సైడ్స్ వెంట మట్టిని పోయించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకుంటున్నారు.

# భూసేకరణ,పునరావస కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జిల్లాలోని భూసేకరణ, పునరావస కేంద్రాల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అదునపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, భూసేకరణ అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిష్టరాయపల్లి, శివన్నగూడెం, గొట్టిముక్కల, పెండ్లిపాకల, ఉదయ సముద్రము, మొదలగు ప్రాజెక్టులలో జరుగుతున్న భూసేకరణ పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్నిప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి పునరావాసం, రీసెటిల్మెంట్ వెంటనే చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్, మొదలగు పనుల పై అధికారులతో చర్చించారు. ఈసమావేశంలో ఆర్డీవోలు రవి,



దామోదర్, యూనిట్-1 ఆఫీసర్ లీల, పిఏటు స్పెషల్ కలెక్టర్ శ్రీదేవి, సూపరిండెంట్లు హేమలత, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ అమలు చేపట్టాలి

## – మంత్రి ప్రభాకర్‌ను కలిసిన పానుగంటి విజయ్

**మునుగోడు డిసెంబర్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో బిసి సంక్షేమశాఖ మంత్రిగా నియమితులైన పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో బిసి యువజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లీనుంచి ఢిల్లీ దాకా తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమనాయకునికి అరుదైన గౌరవం దక్కిందన్నారు. ఈ పదవి దక్కడం చాలా సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిసి డిక్ ్లరేషన్ అమలు చేస్తామని చెప్పిందని దాని ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను 22శాతం నుంచి 42 శాతానికి పెంచాలని, ర్యాంకులతో సంబంధం లేకుండా ఉన్నత విద ్యను చదివే బిసి విద్యార్థులందరికీ పూర్తి ఫీజులు చెల్లించా లన్నారు. బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని, బడ్జెట్‌లో బిసిలకు నిధులు కేటాయించాలని కోరారు.